కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 30 నవంబర్ 2025 16 పేజీలు




## చరిత్ర సృష్టించిన రామగుండం మణుగూరు రైల్వే లైన్..!

**చిరకాల వాంఛకు సాకారం..**

4,000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అవిశ్రాంత పోరాటం

5లో




పంచాయతీ ఎన్నికల్లో

# చిత్ర విచిత్రం

2లో

సర్పంచ్ పదవులు ఏకగ్రీవాలకు ప్రయత్నాలు..

హనుమాన్ టెంపుల్ సాక్షిగా రూ. 30 లక్షలకు సర్పంచ్ పదవి ఏకగ్రీవం?..

మరో గ్రామంలో ఏకగ్రీవం చర్చలు విఫలం?..

సర్పంచ్ ఏకగ్రీవం చేస్తే రూ. 50 లక్షలు ఇస్తానన్నా ఎన్నారై

మానకొండూర్, ప్రభాతవార్త: సర్పంచ్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు జరుగు తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలకావడంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం మొదలైంది. కొన్ని గ్రామాల్లో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అభ్యర్థులు కలిసి పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచాయితీలు ఉండగా, నేటి నుండి నామినేషన్లు మొదలు కానున్నాయి. సర్పంచ్ పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నాలు జోరందుకున్నాయి.



2లో

## అనుమానాలకు తావిచ్చిన మావోయిస్టు అగ్రనేత అనంత్ లొంగుబాటు..

### ఆడియో ప్రకటన ఇచ్చిన 12గంటలలోపే.. గడ్చిరోలి డిఐజి ముందు లొంగుబాటు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారత దేశ అంతర్గత భద్రతకు మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థల వల్ల ముప్పు వాటిల్లుతున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేట మావోయిస్టుతో పాటు విప్లవ గ్రూప్ట పార్టీల నిషేదాన్ని అమలుచేస్తూ వచ్చింది. అయినప్పటికి మహారాష్ట్ర, చత్తీస్ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ ఆదివాసీల ప్రజలకు అండగా నిలిచి సమాంతర ప్రభుత్వాలు నడపడంతో కేంద్ర ప్రభుత్వం 2024 జనవరి 1నుండి ఆపరేషన్ కగార్ (ఆఖరి పోరాటం)ను తీవ్రస్థాయిలో అమలు చేస్తూ రావడం దండకారణ్యాన్ని వేలాది మంది భద్రత బలగాలతో కర్రగుట్టలతో సహా భద్రత బలగాలు జల్లెడ పట్టడంతో కకవికలమైన మావోయిస్టులు గడిచిన సంవత్సర కాలంలో కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ దండాకారణ్య ప్లాటూన్ల అగ్రనేతలు ఎదురుకాల్పుల్లో మృతి చెందగా వందల సంఖ్యలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్ రాష్ట్రాలలో పాలక ప్రభుత్వాల ముందు లొంగి పోయారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో కెసిఆర్ హీరో..



### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో ఉద్యమ నేత కెసిఆర్ ఒక హీరో అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆనాడు జీరో అని విమర్శించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన శనివారం దీక్షా దివాస్‌ను నిర్వహించారు.

2లో



2లో

## చలిలో వేడి పుట్టిస్తున్న సర్పంచ్ ఎన్నికలు

గ్రామాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం

బంధుత్వాల మధ్య ఎన్నికల పోరు

# పంచాయతీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు.. ..

### సర్పంచ్ పదవులు ఏకగ్రీవాలకు ప్రయత్నాలు..

### హనుమాన్ టెంపుల్ సాక్షిగా రూ. 30 లక్షలకు సర్పంచ్ పదవి ఏకగ్రీవం?..

### మరో గ్రామంలో ఏకగ్రీవం చర్చలు విఫలం?..

### సర్పంచ్ ఏకగ్రీవం చేస్తే రూ. 50 లక్షలు ఇస్తానన్నా ఎన్నారై

**మానకొండూర్, ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలకావడంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం మొదలైంది. కొన్ని గ్రామాల్లో గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు, అభ్యర్థులు కలిసి పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచాయితీలు ఉండగా, నేటి నుండి నామినేషన్‌లు మొదలు కానున్నాయి. సర్పంచ్ పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నాలు జోరందుకున్నాయి. మండలంలోని ఓ గ్రామంలో సర్పంచ్ పదవి కోసం హనుమాన్ టెంపుల్ సాక్షిగా రూ.30 లక్షలకు ఏకగ్రీవం అయినట్లు సమాచారం. ఏకగ్రీవం అయిన గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఇచ్చే రూ.30 లక్షలతో గ్రామంలో పోచమ్మ గుడి కి దేవాలయం దారి, హనుమాన్ గుడి అభివృద్ధి,గ్రామంలో బొడ్రాయి పండగకు ఖర్చు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం.ఏకగ్రీవం అయిన గ్రామం పక్కనే ఉన్న మరో గ్రామంలో శనివారం సర్పంచ్ అభ్యర్థులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు సమావేశం అయ్యారు.ముగ్గురు అభ్యర్థులు,గ్రామ పెద్దలు కలిసి ఏకగ్రీవంపై చర్చించగా ఒక అభ్యర్థి ఏకగ్రీవానికి ఒప్పుకోకపోవడంతో చర్చలు విఫలం అయ్యాయట.సర్పంచ్ పదవికి రూ.30 లక్షలతో మొదలైన వేలం పాట రూ.40 లక్షల వరకు పెరిగింది.ముగ్గురు అభ్యర్థులలో ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవికి రూ.40 లక్షలు ఇస్తామని వేలం పాటలో అనడంతో మూడు చీటీలు రాసి డ్రా తీస్తామని,డ్రాలో పేరు వచ్చిన అభ్యర్థిని సర్పంచిగా ఏకగ్రీవం చేస్తామని పెద్దలు చెప్పడంతో ముగ్గురిలో ఒక అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఎన్నికల బరిలో నిలబడి ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తేనే ఆ గెలుపుకు అర్థం ఉంటుందని,డబ్బులు ఇచ్చి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని కొనుక్కోవడం ఇష్టం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది.ఎన్నికల బరిలో గెలిచినా,ఓడినా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పి అక్కడి నుండి అభ్యర్థి వెళ్ళిపోయినట్లు తెలియవచ్చింది.అదే రూట్లో ఉన్న మరో గ్రామంలో మాజీ క్రికెటర్ అయిన ఓ ఎన్ఆర్ఐ సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు స్వగ్రామానికి విచ్చేసినట్లు తెలిసింది.ఎన్నికల్లో ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి రూ. 50 లక్షలు ఇస్తానని నజరానా ప్రకటించినట్లు సమాచారం.గుడి,బడి,ఇతర అభివృద్ధి పనుల పేరుతో అభ్యర్థులను ఒకేచోట సమావేశపరిచి సర్పంచ్ పదవులకు వేలం పాట వేస్తున్నట్లు ఆరోపణలస్తున్నాయి. ఏకగ్రీవాల పేరుతో కులం,డబ్బు ప్రతిపదికన కేవలం డబ్బున్న నాయకులకు మాత్రమే పదవులు దక్కే అవకాశాలున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎన్నికల ద్వారా ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.ఏకగ్రీవాలతో ప్రజలకు నచ్చిన ప్రజాప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోవాల్సి వస్తుందని ఓటర్లు అంటున్నారు.స్థానిక ఎన్నికల్లో ఖర్చుపెట్టి గెలిచిన అభ్యర్థులు స్థానిక సమస్యలపై కృషి చేయకపోగా,అవినీతికి పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వేలం పాటలలో లక్షల రూపాయలు పెట్టి కొనుక్కున్న పదవులతో సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఎలా కృషి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పదవి కోసం వేలం పాటలు , ఏకగ్రీవాలు చేయడం చట్ట విరుద్ధమని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అనుమానాలకు తావిచ్చిన మావోయిస్టు ఆగ్రనేత ఆనంత్ లొంగుబాటు..

### ఆడియో ప్రకటన ఇచ్చిన 12గంటలలోపే..

### గడ్చిరోలి డిఐజి ముందు లొంగుబాటు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** భారత దేశ అంతర్గత భద్రతకు మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థల వల్ల ముప్పు వాటిల్లుతున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేట మావోయిస్టుతో పాటు విప్లవ గ్రూపు పార్టీల నిషేదాన్ని అమలుచేస్తూ వచ్చింది. అయినప్పటికి మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ ఆదివాసీల ప్రజలకు అండగా నిలిచి సమాంతర ప్రభుత్వాలు నడపడంతో కేంద్ర ప్రభుత్వం 2024 జనవరి 1నుండి ఆపరేషన్ కగార్ (ఆఖరి పోరాటం)ను తీవ్రస్థాయిలో అమలు చేస్తూ రావడం దండకారణ్యాన్ని వేలాది మంది భద్రత బలగాలతో కర్రగుట్టలతో సహా భద్రత బలగాలు జల్లెడ పట్టడంతో కకవికలమైన మావోయిస్టులు గడిచిన సంవత్సర కాలంలో కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ దండాకారణ్య ప్లాటూన్‌ల ఆగ్రనేతలు ఎదురుకాల్పుల్లో మృతి చెందగా వందల సంఖ్యలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో పాలక ప్రభుత్వాల ముందు లొంగిపోయారు. పోలీసుల ప్రతిదాడులను దండకారణ్యంలో తట్టుకోలేక పోతున్న మావోయిస్టు దళాలు మల్లోజుల వేణుగోపాల్‌రావు, తక్కల్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న, అజాద్‌ల బాటలో మరికొంత మంది లొంగుబాట్లకు సిద్ధమైన సంఘటనలు నాలుగు రాష్ట్రాల పరిధిలో రోజు రోజుకు ముమ్మరమవుతున్నాయి.

అందులో భాగంగానే చత్తీస్‌ఘడ్ జోనల్ కమిటీ మావోయిస్టు ఆగ్రనేత వికాస్ నాగపూరి అలియాస్ నవజ్యోత్ అలియాస్ అనంత్ తో పాటు 11మంది ఆయుదాలతో లొంగిపోగా, అందులో ఐదుగురు మహిళలు ఉన్నారు. మావోయిస్టు సభ్యులతో కలిసి మహారాష్ట్రలోని గడ్చిరోలి డిఐజి ముందు శనివారం రాత్రి పొద్దుపోయాక లొంగిపోయిన సంఘటనపై ప్రజాసంఘాలు, మేధావివర్గాలు, ప్రజలు ఆయన లొంగుపాటు పర్వంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనంత్ మూడు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆడియో ప్రకటన సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేస్తూ ప్రభుత్వం పిలుపుమేరకు జనజీవన స్రవంతిలోకి కలవడానికి ఆయా రాష్ట్రాల పరిధిలోని మావోయిస్టు బలగాలు సిద్ధంగా ఉన్నామని ఆయుదాలు వీడి జనవరి 1, 2026రోజున ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు డిఐజిల ముందు లొంగిపోతామని మీడియాకు ప్రకటన విడుదల చేసి 12గంటలు గడవకముందే శనివారం రాత్రి అనంత్ తన సహచరులతో గడ్చిరోలి డిఐజి ముందు లొంగిపోవడం చర్చానీయాంశంగా మారింది.

మావోయిస్టు పార్టీలోని అన్ని ప్రాంతాలలో ఉన్న దళాలకు కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులకు పిఎల్జిప ప్లాటూన్‌ల కమాండర్‌లకు సమాచారం ఇచ్చుకుని అందరం సమాలోచనలు చేసి ప్రభుత్వం ముందు లొంగిపోతామని అంతవరకు ఎక్కడ కూడా కుంబింగ్ ఆపరేషన్‌లు నిర్వహించడవద్దని ఈ డిసెంబర్ 2వ తేది నుండి దండకారణ్యంలో నిర్వహించబోయే పిఎల్జిఏ వారోత్స వాలకు దూరంగా ఉంటామని జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు ఈ మాత్రం చిన్న గడువు ఇవ్వాలని మావోయిస్టు నేత అనంత్ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు ఆడియో ప్రకటనతో పాటు హిందీ భాషలో లేఖను విడుదల చేసారు.

ఈ అంశంపై నాలుగు రాష్ట్రాల పరిధిలో ప్రజలు ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మావోయిస్టుల నిర్ణయాన్ని పలువురు స్వాగతిస్తూ చర్చోపర్చలు జరుగుతున్న తరుణంలోనే మావోయిస్టు నేత అనంత్ 12గంటల వ్యవధిలో లొంగిపోవడం వెనుక ఎత్తుగడలపై మేధావి వర్గాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట లొంగిపోయిన వారిలో సాంకేతిక పరమైన సభ్యులు ఉన్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా, తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర కమిటీ నేతలు బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లు వాళ్ల వెంట ఉన్న సుమారు 60మంది వివిధ హోదాలలో ఉన్న నేతలు, సభ్యులు లొంగిపోతారు అన్న.. ప్రచారాలు జోరుగా ఉపందుకోగా, ఉద్యమంలో ప్రాణాలు పోయిన పర్వలేదు కానీ, లొంగుపాటు ప్రసక్తేలేదని దామోదర్, వెంకటేష్‌లు తేల్చిచెపుతున్నట్లు కరీంనగర్, వరంగల్, అదిలాబాద్ జిల్లాలలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఎదిఏమైనప్పటికి దండకారణ్యంలో చిన్నబిన్నమైన మావోయిస్టు దళాలు డిసెంబర్ 2నుండి జరిగే పిఎల్జిప వారత్సోవాలు జరగడం ప్రశ్నార్థకమే.

# చలిలో వేడి పుట్టిస్తున్న సర్పంచ్ ఎన్నికలు

### గ్రామాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం

### బంధుత్వాల మధ్య ఎన్నికల పోరు

**మంథని ప్రభాతవార్త;** పుండు వంటి చలిలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో వేడి పుట్టిస్తుంది. ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినట్టు నుండే గ్రామాల్లో ఒక్కసారిగా ఎన్నికల యుద్ధ వాతావరణం ఏర్పడింది. అదేవిధంగా నామినేషన్ల ప్రక్రియ మొదలు కాగానే సొంత అన్నదమ్ములు అక్క చెల్లెలు, తోటి కోడళ్ళు, మామా అల్లుడు అని తేడా లేకుండా అందరూ సర్పంచ్ పదవి కోసం పోటీపడుతున్నారు. నామినేషన్ ప్రక్రియ చివరి రోజున మంథని మండలంలో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. బంధుత్వాల మధ్య చిచ్చుపెట్టే విధంగా సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. ఒకే ఇంట్లో సొంత అన్నదమ్ముల సైతం సర్పంచ్ పద వి కోసం పోటీ పడుతున్నారు. అదేవిధంగా గతంలో జరిగిన పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ ఎన్నికల్లో సరైన జవాబు ఇవ్వాలని గ్రామాల్లో కొంతమంది తీర్మానించుకున్నారు. చివరి రోజు నామినేషన్ల సందర్భంగా గ్రామాల్లో పోటాపోటీగా ఊరేగింపు నిర్వహిస్తూ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ క్లస్టర్ కార్యాలయల వద్ద పోటాపోటీగా నినాదాలు చేసుకోవడంతో కొన్ని ప్రాంతాల్లో యుద్ధ వాతావరణ ఏర్పడింది. రిజర్వేషన్లు అనుకూలంగా రానివారు తమ కుటుంబ సభ్యులను ఎన్నికల వారిలో నిలబెట్టారు. పెళ్ళికాని యువకులు తమ వృద్ధులు ఆయన తల్లుల తో నామినేషన్లు వేయించారు. కొన్నిచోట్ల నామినేషన్ చివరి రోజు రాత్రి 8 గంటల వరకు కూడా క్యూ లైన్ లో ఆశావహులు వేచి ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం ఒకరి పైన ఒకరు పైనుండి ఒత్తిడి తీసుక వచ్చి ఉపసంహరణ చేయించుకోవాలని ఎవరు ప్రయత్నం వారు చేస్తున్నారు. నామినేషన్ల చివరి రోజు నాడే గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడ గా ఎన్నికల నాటికీ ఈ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించు కోవచ్చు.





# తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో కెసిఆర్ ఒక హీరో

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివాస్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో ఉద్యమ నేత కెసిఆర్ ఒక హీరో అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆనాడు జీరో అని విమర్శించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన శనివారం దీక్షా దివాస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా... యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షే ధ్యేయంగా... కెసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని...గిరిగీసి పోరాడి ప్రాణాలకు తెగించడం వల్లే ఢల్లీ పీఠం కదిలి... ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. అమర వీరుల త్యాగాలు, కెసిఆర్ పోరాటం, రేవంత్ రెడ్డి ద్రోహంను తెలంగాణ చరిత్రలో ఎవరూ మర్చిపోరని అన్నారు. ఉద్యమ కారులపై తుపాకీ గురిపెట్టి ఆంధ్రా పాలకుల అడుగులకు మడుగులొత్తి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు చేసింది రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ నేత కెసిఆర్ పుణ్యమా.. నేడు కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సంగతిని రేవంత్‌రెడ్డి మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకూ కెసిఆర్ ఉద్యమం, పోరాటం, రేవంత్ రెడ్డి ద్రోహం యావత్ తెలంగాణ రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను అధిక సంఖ్యలో గెలిపించాలని, తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ఎండగట్టాలని, ప్రజలకు వివరించి ఎన్నికల్లో గెలిపించాలన్నారు.

### ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రత్యేక తెలంగాణ కోసం ఎలాగైతే ఉద్యమం చేశామో అదే స్ఫూర్తితో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని గద్దె దింపేందుకు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పి, 22 నెల్కలైనా అందులో ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు.

### కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల కోసమే తెలంగాణ గడ్డమీద పుట్టి ప్రతీ ఒక్కరూ బాగుపడాలనే లక్ష్యంతో పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. బంగారు తెలంగాణ కోసం అడుగులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్ల చల్లిందన్నారు. తిరిగి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

### నమ్మించి మోసం చేయడమే కాంగ్రెస్ నైజం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నమ్మించి మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అదే రీతిలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జరిపించాలని చూస్తున్నదన్నారు. నిజంగా దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడాలన్నారు. కాంగ్రెస్ లేకుంటేనే దేశం బాగు పడుతుందన్నారు. నమ్మక ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను నిలదీసేందుకు ప్రజలు సిద్దమవుతున్నారని, ఇక కాంగ్రెస్ మోసాలను ప్రజలు తిప్పికొట్టే రోజులు వచ్చాయని, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు మూల విజయా రెడ్డి, కౌశికహరి, గంట రాములు, దాసరి ఉషా, ముత్యాల బలరాం రెడ్డి, మోహన్ రావు, ఆముల నారాయణ, నూనేటి సంపత్, వంగల తిరుపతి రెడ్డి, ఉప్పు రాజ్‌కుమార్, ఏగోళపు శంకర్ గౌడ్, ఆరెపల్లి కుమార్, తగరం శంకర్‌లాల్, నారాయణదాస్ మారుతి, నాయకులు, కార్యకర్తలున్నారు.

# బీసీలు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్**

**-ఊటూర్ గ్రామంలో బీసీల కార్యవర్గ సమావేశం**

మానకొండూర్, ప్రభాతవార్త:

బీసీలు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా పోరాటం చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూరు మండలం ఊటూర్ గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి పూరెళ్ల చంద్రమోళి గౌడ్ ఆధ్వర్యంలో బీసీల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ హాజరయ్యారు. ముందుగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీల నినాదం మేమెంతో మాకంత ఓటు మాదే సీటు మాదే గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు అన్ని గ్రామాలలో బీసీలను చైతన్యం చేయడానికి శ్రీకారం చుట్టామని,ప్రతి గ్రామంలో మన బీసీ ఓటు మనమే వేసుకోవాలని పిలుపునిచ్చారు. రేపు జరగబోయే బీసీల ధర్మ యుద్ధ పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు మనమందరం



వేలాదిమందితో ఇందిర పార్క్ వద్దకు తరలివెల్లి సంఘీభావం తెలపాలన్నారు. అనంతరం పూరెల్ల చంద్రమోళి గౌడ్ ఆధ్వర్యంలో ఊటూరు గ్రామానికి చెందిన 100 మంది బీసీ సంక్షేమ సంఘంలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్ రెడ్డి,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, మండల అధ్యక్షులు దిలీప్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి, మోతె సదయ్య, పల్లెర్ల మల్లేష్, బల్ల నాగరాజు, అల్లపు సంపత్, నిమ్మతి సంపత్, నల్లగాశే అశోకు, దయ్యాల నాగరాజు, దొమ్మటి సదయ్య, పల్లెర్ల శ్రీరంగం, దొనకన మహేష్,మూల అభినవ్, పోచంపల్లి కుమారు, పోచంపల్లి ఓదెలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## తాళం వేసిన ఇండ్లలో చోరీ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రవీంద్ర రోడ్డులోని రెండు ఇండ్లలో గుర్తు తెలియని దుండగులు చోరీలకు పాల్పడ్డారు. రవీంద్ర రోడ్డు లో ఇల్లుటప్పు భూమయ్య ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి ఒక బంగారు చైను, ఒక బంగారు ఉంగరం, వెండి పట్టగొలుసులను, కాలేజ్ గ్రౌండ్ దగ్గరలోని కటకం రాజారాం ఐదు బంగారు ఉంగరాలు, ఒక్క జత చెవి కమ్మలు ఒక జత వెండి కాళ్ళ కడియాలు ఎత్తుకెళ్లినారు. ఇల్లు టప్పు భూమయ్య, కటకం రాజారాం దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# గురుకులంలో విద్యార్థులకు కృత్రిమ మేదస్సుపై అవగాహన

**డాక్టర్. విజయ రఘురామరాజు**

మానకొండూర్ ,ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం ప్రముఖ ఆల్ ఇండియా పోలీస్ ట్రైలర్ మానసిక వికాస శిక్షకుడు డాక్టర్ విజయ రఘురామరాజు విద్యార్థులకు మానసిక వికాసము కృత్రిమ మేధస్సు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదివే విధానంలో మెలికలు, ఇతరులతో పోల్చుకోకూడదని, గవర్నమెంట్ ఉద్యోగాలు ఎలా సాధించాలని, ఎలా చరిత్ర సృష్టించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంచుకోవాలని, గొప్పవాళ్ళ జీవిత చరిత్రను వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం కృత్రిమ మేధస్సు నిపుణుడు జి. అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై అవగాహన కల్పిస్తూ కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాలు, అవి ఏ ఏ రంగాలలో ఉపయోగిస్తున్నారు, భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు దీని ద్వారా పొందవచ్చును అని తెలియజేస్తూ, కోడింగ్, కృత్రిమ మేధా సదస్సు లాంటి నైపుణ్యాలు నేర్చుకోవాలని దీని ద్వారానే ఉద్యోగాలు ముందు ముందు ఉంటాయని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోలి జగన్నాథం, వైస్ ప్రిన్సిపాల్ ఆది, కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. రేణుక అధ్యాపకులు శివప్రసాద్, మనోహర్, ఉపాధ్యాయ కార్యదర్శి నరసింహ చారి, కార్యాలయ పర్యవేక్షకులు గుర్రం శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వాగ్దానాల ఉల్లంఘనపై జర్నలిస్టుల ఆగ్రహం

**హక్కుల సాధన కోసం డిసెంబర్ 3న ఛలో హైదరాబాద్**

**జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ వాగ్దానాల ఉల్లంఘనపై జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రం ఏర్పడ్డాక తమ సమస్యల విషయంలో ప్రభుత్వాల నిరక్ష్యాన్లికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే మహా ధర్నాకు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, క్రియాశీలక పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, గౌస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్ రావు, కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏన్టీపీసీ, రామగుండం, అంతర్గాం పోలీస్ స్టేషన్లను సందర్శించిన పెద్దపల్లి డీసీపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:





రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్ రెడ్డి ఏన్టీపీసీ, రామగుండం, అంతర్గం పోలీస్ స్టేషన్‌లను తొలిసారిగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి ఖని ఏసీపీ ఎం. రమేష్ రామ గుండం ఇన్స్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు డీసీపీ కి పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ల పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై డీసీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు పోలీస్ పై నమ్మకం, భరోసా పెరిగేలా పనిచేయాలని, ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలని సూచించారు.

## శ్రీవాణిలో అలరించిన శీతాకాలపు వినోద కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి పాఠశాలలో శనివారం నిర్వహించిన శీతాకాలపు వినోద కార్యక్రమం అలరించింది. పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ గూళ్ల మానస మాట్లాడుతూ చలికాలంలో ఎలాంటి దుస్తులు ధరించాలి, ఎలాంటి ఆహార నియమాలు పాటించాలనే విషయాలను పిల్లలకు వెల్లడిరచారు. శీతాకాలంలో మంచు ప్రదేశాలలో ప్రకృతి ఏ విధంగా ఉంటుందో అలంకరించి చూపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## 108 పైలెట్ కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న పైలెట్ సతీష్ ఇటీవల అకాల మరణం పొందాడు. మృతుడి కుటుంబానికి ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ తెలంగాణ ఇన్‌చార్జ్ సుధాకర్, హెచ్ఆర్ డిపార్ట్మెంట్‌కు చెందిన అధికారులు కిషోర్, రవీంద్ర ఆధ్వర్యంలో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే అత్యవసర సేవల్లో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వహణ అధికారి మేనేజర్ జనార్దన్, పెద్దపల్లి జిల్లా జంపాల కుమారస్వామి పాల్గొన్నారు.



# తిమ్మయ్య పల్లెలో సర్పంచ్ పోటీకి.. తల్లీ కూతుర్లు

## ఆసక్తికరంగా మారిన పోటీ..!





**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఈ నామినేషన్ల పర్వంలో భాగంగా మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఆసక్తిగల సంఘటన నెలకొంది. ఈ గ్రామపంచాయతీ మండలంలోని తిమ్మాయిపల్లి లో తల్లి కూతుర్ల నామినేషన్లు వేయడంతో మధ్య పోరు రసవత్తరంగా మారనుంది. తల్లి కూతుర్లలో ఎవరో ఒకరు విత్ డ్రా అవుతారా ఇరువురు రంగంలో ఉంటారా అనేది డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే. మండలంలోని తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు శివరాత్రి రాజారెడ్డి గంగవ్వ దంపతుల కుమార్తె సుమలత కాంగ్రెస్ నాయకులు పల్లపు అశోక్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది..? తల్లిదండ్రులకు ఇష్టం లేని ప్రేమ పెళ్లి చేసుకోవడంతో తల్లి కూతుర్లు ఒకే ఊరిలో ఉన్నప్పటికీ ఒకరినొకరు మాట్లాడుకోవడం, చూసుకోవడం మానివేశారు . ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తల్లి కూతుర్లు ఇద్దరు కూడా సర్పంచ్ కోసం నామినేషన్ దాఖలు చేశారు. ఈ తల్లి కూతురు ఇద్దరు కూడా బరిలో ఉంటారా లేక ఎవరో ఒకరు విత్ డ్రా అవుతారా అర్థం కాని పరిస్థితి నెలకొంది. టిఆర్ఎస్ బలపరుస్తున్న తల్లి, కాంగ్రెస్ బలపరుస్తున్న కూతురు ఎన్నికల బరిలో ఉండనున్నారు. ఇద్దరిలో ఎవరో ఒకరు విడ్రా కాకపోతే ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

బంజారాల ఆత్మాభిమానం........

ప్రభుత్వం సాధారణ సెలవుగా ప్రకటించాలి......

టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు

సునావత్ రాజు డిమాండ్.....



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** బంజారాల ఆరాధ్య దైవం, మహానుభావ గురువైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవుగా ప్రకటించ వలసిందిగా గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మాత్రమే కాకుండా మొత్తానికీ నైతికత, ధర్మపాలన, సామాజిక సమానత్వం వంటి విలువలను బోధించిన గొప్ప గురువు, ఆధ్యాత్మిక శిఖర పురుషుడు అని పేర్కొన్నారు. ఆయన జయంతి రోజున దేశ వ్యాప్తంగా బంజారా సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మికంగా నిర్వహించే వేడుకలకు ప్రభుత్వం అధికారిక గుర్తింపు ఇవ్వడం సమాజాభిమానానికి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతో ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న బంజారా భక్తులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అత్యంత పవిత్ర దినంగా ఆచరిస్తుంటారని, ఇటువంటి పుణ్యదినాన్ని సాధారణ సెలవుగా ప్రకటించడం ద్వారా ప్రభుత్వం వారి మనోభావాలను గౌరవించినట్లవుతుందని సునావత్ రాజు అభిప్రాయపడ్డారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో,బంజారా సమాజ ఆధ్యాత్మిక భావనను గౌరవించే ఈ నిర్ణయం మరింత సానుకూలతను కలిగిస్తుందని, అందువల్ల, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్రంలో సాధారణ సెలవుగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలనీ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## చివరి రోజున నామినేషన్ల పర్వం

మండలంలో మొత్తం 43 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 29:** మండల కేంద్రంలో చివరి రోజు నామినేషన్ల పర్వం సందడిగా కొనసాగింది. మండలంలో మొత్తం 43 మంది సర్పంచ్ అభ్యర్థులు, నామినేషన్లు దాఖలు చేసినట్లు అధి కారులు వెల్లడించారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సర్పంచ్ అభ్యర్థులుఏటూర్ నాగారం గ్రామ పంచాయతీకి 7, రొయ్యూరు 4,, చిన్న బోయినపల్లి 3, చల్పాక 6, అల్లం వారి ఘనపూర్ 3, రామన్న గూడెం 2, శంకరాజు పల్లి 4, ముళ్లకట్ట 2, కొండాయి 4, షా పెల్లి 5, శివ పూర్ 3 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.

## పాడి రైతులకు భరోసా

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భీమారం మండల కేంద్రంలో పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని బృహత్తర అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాడి రైతులు, వారి కుటుంబాలకు కంపెనీ ద్వారా అందుతున్న వివిధ పథకాలు, రాయితీలను వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కళ్యాణ లక్ష్మి, పాడి రైతు భరోసా, స్కాలర్షిప్లు, పాడి యొక్క సంక్షేమ నిధి వంటి కీలక పథకాల గురించి రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు. పాడి రైతుల పిల్లలకు విద్యను ప్రోత్సహించేందుకు అందిస్తున్న విద్యా ప్రోత్సాహకాలు, పాడి అభివృద్ధి కోసం అందిస్తున్న సబ్సిడీ రుణాలు, వాటిని పొందే విధానంపై అధికారులు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కంపెనీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పాడి రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని మేనేజర్ గంద్ర రవీందర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్టిమల రాములు, సూపర్వైజర్లు రాజేష్, రమేష్, పాల కేంద్రం నిర్వాహకులు పల్లి భీమయ్య, డైరీ అధ్యక్షులు లిసెట్టి నర్సయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సంఘం చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల్ మండల పరిషత్ పాఠశాల కేశాపూర్ లో పని చేయుచున్న శ్రీ ఆవుల రవి సెకండరీ గ్రేడ్ టీచర్ గారు తేది 12 11 2025 రోజున దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా, పి ఆర్ టి యు టి ఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి, వారి కుటుంబానికి ఈరోజు ఒక లక్ష రూపాయల(1,00,000/) చెక్కును అందజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ పాల్గొన్నారు




## శ్రీ సాయిరామ ఆలయంలో హనుమాత్ పాషు పతం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శ్రీ దత్త జయంతి ఉత్స వాల్లో భాగంగా హనుమాన్ పాషు పతం చేపట్టారు. శనివారం ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ, జగదీష్ ల ఆధ్వర్యంలో మండపారాధన, మూడవ రోజు దత్త పారాయణ హోమము, ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం, శనివారం పూర్వాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని విశేష ..హనుమాత్ పాశువతం 1108 తమలపాకులు, 1108 వడలు, హనుమాత్ సహస్రనామములతో సింధూరంతో అర్చన, శ్రీ సాయినాథుని విశేష హారతి, తీర్థ ప్రసాద అన్నప్రసాద వితరణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలే నర్సయ్య, ఆలయ ఈవో కాంతరెడ్డి, ధర్మకర్త లు గడ్డం కిరణ్, నేమురి భూమయ్య, పెంట అరవింద్, అల్లె సదాశివ్, శ్రీనివాసు, రాచకొండ దేవరాజు, కోటగిరి నాగభూషణం, చిలివేరి విద్యాసాగర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ల పరిశీలన

భీమారం, ప్రభాతవార్త

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో జరుగుతున్న సర్పంచ్



ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వ హిస్తున్న తీరును ట్రైనీ జిల్లా పంచాయతీ అధికారి వై. రేవంత్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్. మదన్మోహన్ పరిశీలించారు. . ఈ సందర్భంగా వారు నామినేషన్ పత్రాల వారుస్వీకరణ, పరిశీలన వంటి ప్రక్రియల సరళిని దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీరజ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భీమారం, ప్రభాతవార్త :

జిల్లాలో దొంగల సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడిపెల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినచో ,రాత్రిపూట ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులుగా అగుపించినచో పోలీస్ వారికి తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా తాళం వేసి, ఇతర ఊర్లకు వెళితే మీ యొక్క పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లగలరని తెలిపారు. దేవాలయాల వద్ద ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరిగినచో పోలీస్ వారికి తెలియజేయాలన్నారు.

# చరిత్ర సృష్టించిన రామగుండం మణుగూరు రైల్వే లైన్!.

చిరకాల వాంఛకు సాకారం.. ..

4,000 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అవిశ్రాంత పోరాటం

....గోదావరిఖని ,ప్రభాతవార్త: ....తెలంగాణ



ఉత్తర ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్' (సూత్రప్రాయ ఆమోదం) లభించింది. దాదాపు పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నూతన అధ్యాయం మొదలైనట్లయింది. ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన అలుపెరగని పోరాటమేనని జిల్లా ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అసెంబ్లీ నుంచి పార్లమెంట్ వరకు పోరాటం

పెద్దపల్లి ప్రాంతానికి ఈ రైల్వే లైన్ ప్రాముఖ్యత దృష్ట్యా, ఎంపీ వంశీకృష్ణ గత కొంతకాలంగా కేంద్ర రైల్వే శాఖపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. రైల్వే శాఖ మంత్రులను, అధికారులను అనేకసార్లు కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని, సామాజికఆర్థిక ప్రాముఖ్యతను వివరించారు. ఆయన పోరాట ఫలితంగానే గతంలో అనేక ఏళ్లుగా పరిష్కారం కాని రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని, ఈ లైన్ మంజూరు ఆయన కృషికి నిదర్శనమని పెద్దపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు...

## ..4,000 కోట్ల వ్యయం... డీపీఆర్ సిద్ధం.....

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇప్పటికే పూర్తిస్థాయిలో సిద్ధమైందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు. సుమారు ..4,000 కోట్ల భారీ వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం ఒక చారిత్రక పరిణామమని ఆయన పేర్కొన్నారు.

గత పదేళ్లలో అభివృద్ధికి దూరమైన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి పట్టాలెక్కించాలనే లక్ష్యంలో భాగంగానే ఈ ప్రాజెక్టుపై మొదటి నుండి దృష్టి పెట్టామనీ, ఈ ప్రాంత అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## ...సమగ్ర అభివృద్ధికి రైలు మార్గం....

ఈ రామగుండం-మణుగూరు లైన్ కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా, ఈ ప్రాంతంలోని పారిశ్రామిక మరియు ఆధ్యాత్మిక రంగానికి జీవనాడిగా మారనుంది.

## సింగరేణికి

బొగ్గు రవాణా...సింగరేణి కాలరీస్ సంస్థకు ఈ లైన్ అత్యంత కీలకమైనది. బొగ్గు గనులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతం నుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి ప్రస్తుతం ఉన్న మార్గాలపై భారం తగ్గుతుంది. ఈ కొత్త లైన్ వల్ల బొగ్గు రవాణా సామర్థ్యం మెరుగుపడి, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఇది సింగరేణి ఆర్థిక స్థిరత్వానికి, తద్వారా రాష్ట్ర ఆదాయానికి ఊతం ఇస్తుంది......

కార్మికుల ప్రయోజనం...సింగరేణి కార్మికులకు, ఈ ప్రాంతంలోని వేలాది మంది ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి. సమీపంలోని పట్టణాలకు, కేంద్రాలకు వేగంగా చేరుకునే అవకాశం లభిస్తుంది.......

## ఆధ్యాత్మిక కనెక్టివిటీకి అద్భుతం:

సమ్మక్క సారక్క భక్తులకు వరం......దేశంలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన సమ్మక్క సారక్క జాతరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ రైల్వే లైన్ మంజూరు ఆ వేలాదిమంది ప్రయాణికులకు గొప్ప అవకాశంగా నిలవనుంది.....

మంథని, మేడారం లింక్...ఈ లైన్ ద్వారా మంథని, మేడారం ప్రాంతాలకు ప్రత్యేక కనెక్టివిటీ పెరుగుతుంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా సులభంగా జాతరకు చేరుకునే వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంతంలో పర్యాటక రంగాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది.......

## నియోజకవర్గంపై దృష్టి....

ఎంపీ వంశీకృష్ణ తమ అజెండాను వివరిస్తూ.... "పెద్దపల్లి-మంచిర్యాల ప్రాంతాల్లో రైల్వే లైన్స్, రోడ్లు, ముఖ్యంగా నేషనల్ హైవే63 (ఎన్‌హెచ్63) అభివృద్ధి - ఇవన్నీ మా ప్రధాన అజెండాలో భాగం. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలన్న మా లక్ష్యానికి మొదటి మెట్టు పడింది" అని ఉద్ఘాటించారు.రామగుండం-మణుగూరు లైన్ నిర్మాణానికి ఇన్‌ప్రిన్సిపల్ అప్రూవల్‌ లభించడం కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయం మాత్రమే కాదు, ఇది ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారం అయినందుకు గుర్తుగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, పెద్దపల్లి జిల్లా తెలంగాణలోని కీలకమైన రవాణా కేంద్రాలలో ఒకటిగా మారుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది....

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టణంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం స్వగృహం లో జరిగిన అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములతో భిక్ష స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు మెట్టుపల్లి,అడువల జ్యోతి లక్ష్మణ్,స్థానిక నాయకులు, అయ్యప్ప దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ చేపట్టిన దీక్ష దేశ చరిత్రలోనే గొప్పది

బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన దీక్ష దేశ



చరిత్ర ఎంతో గొప్పది బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు16వ దీక్షా దివస్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.. దీక్ష దివస్ కార్యక్రమం లో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాజీ జడ్పీ ఛైర్మన్ దావ వసంత సురేష్, డీసీఎంఎస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కుఫెడ్ ఛైర్మన్ లోక బాపు రెడ్డి , ధర్మపురి మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ సంగి సత్తమ్మ, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు, దారిశెట్టి రాజేష్,మాజీ ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో ఛైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు బి ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు.ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు.

# పోలీస్ కళాబృందంతో ప్రజల్లో చైతన్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త.



ప్రజల్లో పోలీస్ పై నమ్మకం, భరోసా వారి భద్రత , సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపు కోసం పోలీస్ శాఖ చేపట్టిన కార్యక్రమాలు లలో భాగంగా పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ల ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు గోదావరిఖని వన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విఠల్ నగర్ లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విఠల్ నగర్ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో, కళాబృందం సభ్యులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, గంజాయి, చెడు వ్యసనాలు, సైబర్ మోసాలు, డయల్ 100, మహిళా పై జరుగు నేరాలు, షీ టీమ్స్, పిల్లలు తల్లితండ్రులను వృద్ధాప్యం లో మంచిగా చూసుకోవాలని, వివిధ అంశాలను పాటలు, నాటక రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవ ఎలా స్పందిస్తుందో, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎంత వేగంగా పోలీస్ వారు స్పందిస్తారో తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ ఐ అనూష, స్టేషన్ సిబ్బంది, క్రైమ్ పార్టీ సిబ్బంది, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, కాలనీ పెద్దలు, ప్రజలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్ర తిరగరాసిన ఘట్టం

కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించగా.. ఆ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అక్కడ ఉన్న వారిని ఆ ఉద్యమ దశలోకి తీసుకెళ్లాయి. కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభమైన రోజును దీక్షా దివస్" గా గుర్తుంచుకోవాలని కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో...కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ, వేణి, గాధం విజయ, జనగామ కవిత, సరోజినీ, బాదె అంజలి,వెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు,జక్కుల తిరుపతి, నారాయణదాసు, మారుతి, నీరట్ల శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరణ్ జీ, చింటూ,యాసర్ల తిమోతి, ఒడేలు, ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా పక్కా ప్రణాళిక

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందేలా పక్క ప్రణాళిక రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్‌పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

# శాస్త్రభిరుచి పెరిగి శాస్త్రవేత్తలుగా ఎదగటానికి మంచి అవకాశాలు

విజేత అభినందించిన జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

53 వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శని 2025 26 మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ( స్టెమ్ వికసిత్ మరియు ఆత్మ నిర్భర్ భారత్ ) ప్రధానాంశంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన)లో రెండు రోజులుగా జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన శనివారంతో ముగిసింది, ఇట్టి ప్రదర్శనలో 450 మంది బాల శాస్త్రవేత్తలు తమ నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారు.వివిధ పాఠశాలల నుండి సుమారు 3400 మంది విద్యార్థులు సందర్శించించారు.

# అభ్యర్థులు ఎన్నికల నియమావలి పాటించాలి

ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.





**మెట్ పల్లిక్రోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావలి తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు.జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ముగింపు సందర్భంగా మెట్ పెల్లి మండలం లోని మేడిపెల్లి, బండలింగాపూర్, వెల్లుల్ల, కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈసంద ర్భంగా.. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని,ఇప్పటి వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్లు ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని, నామినేషన్ స్వీకరణ,రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సిబ్బందికి పలు సూచనలు చేసారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేసి,ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశా మని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామినేషన్ పత్రాలు దాఖలు చేసే విషయం లోఅభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేల చూడాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నాఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈనెల 30 న నామినేషన్లు పరిశీలన ఉంటుందని, డిసెంబర్ 3 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలా ల్లోని 122 గ్రామాలు, 1172 వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని,అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట మెట్ పల్లి, కోరుట్ల,ఆర్డీవోలు శ్రీనివాస్,జివాకర్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల పర్వం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**







ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలకు ఉన్నంత ఎన్నికల కోలాహలం మరి ఏ ఎన్నికల్లో కనిపించదు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో ఈనెల 27వ తేదిన మొదలైన నామినేషన్ల పర్వం 29వ తేది శనివారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల దాఖాలు చేసే సమయం ముగిసిన.. అప్పటికే మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచులు, వార్డు సభ్యులుగా నామినేషన్లు వేసే సభ్యుల సంఖ్య అధికంగా ఉండడంతో మండలంలోని శనిగరం, కానిపర్తి, కన్నూరు గ్రామాలలో రాత్రి 10 గంటలు కావస్తున్నా ఎన్నికల నామినేషన్ల పర్వం అధికారులు కొనసాగిస్తూనే ఉన్నారు. వివరాలలోకి వెళితే... కమలాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా నామినేషన్ల స్వీకరణ కొరకు ఆయా మేజర్ గ్రామపంచాయతీలలో 10 నామినేషన్ సెంటర్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. రాత్రి 9 గంటల వరకు 24 సర్పంచ్ అభ్యర్థులకు గాను అప్పటికే 159 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. మండలంలో 246 వార్డు సభ్యులకు గాను 567 నామి నేషన్లు దాఖాలాలు అయ్యాయి. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. రాత్రి అయినప్పటికి సర్పంచ్ స్థానాలకు, వార్డు స్థానాలకు నామినేషన్ వేయడానికి ఉత్సహవంతులైన అభ్యర్థులు క్యూలైన్ లో ఉన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోగా మండల అభివృద్ధి అధికారి బాబు, ఎంపివో చేతన్ రెడ్డిలు ఎప్పటికప్పుడు నామినేషన్ల పర్వాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇంకా సర్పంచ్ స్థానాలకు, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

**-- ప్రధాన పార్టీలకు అభ్యర్థుల కరువు...**

హుజురాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాలలు ఉన్నప్పటికి మొదటి విడతలో కమలాపూర్ మండలంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో ప్రధాన మూడు రాజకీయ పార్టీలకు అనేక గ్రామాలలో సరైన అభ్యర్థులు దొరకక ఆయా రాజకీయ పార్టీల నేతలు గత మూడు రోజులుగా పడరానిపాట్లు పడ్డారు. పార్టీల గుర్తులపై జరిగే ఎన్నికలు కానప్పటికి ప్రజాస్వామ్యంలో స్వచ్ఛందంగా జరిగే స్థానిక ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల నాయకులు గెలుపు గుర్రాల కోసం ఎంత అన్వేషించినప్పటికి మా గెలుపు కోసం ఖర్చులు భరిస్తేనే నామినేషన్లు వేస్తామని పలు గ్రామాలలో అభ్యర్థులు మొండికేయడంతో నామినేషన్లు దాఖాలు చేయడానికి అభ్యర్థులు చివరి గంటలో పోయి నామినేషన్లు వేసే కేంద్రాలకు చేరుకున్నారు. దీనితో నామినేషన్ పర్వం మరింత ఆలస్యం అయింది.

## మల్లూరు ఆలయంలో నృసింహస్వామిని దర్శించుకున్న భక్తులు.

**మంగపేట నవంబర్29, ప్రభాతవార్త.**

మంగపేట మండలంలో ని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో ఆలయంలో భక్తుల సందడి. స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనమిస్తారు. భక్తులకు స్వామి వారి చరిత్ర భక్తులకు పూజారులు వివరించారు. ప్రభుత్వం మల్లూరు ఆలయానికి భారీగా నిధులు కేటాయించడంతో ఆలయం అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

# మెట్‌పల్లి వార్త



## ముగిసిన నామినేషన్ల పర్వం

మండలంలో 10 గ్రామపంచాయితీ సర్పంచ్లకి 39 నామినేషన్లు.

86 వార్డు సభ్యులకు 180 నామినేషన్లు.

9 గ్రామపంచాయితీల్లో సర్పంచ్ సహా పాలకవర్గం

అంతా ఏకగ్రీవం



**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండలంలోని గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం శనివారం ముగిసింది. నామినేషన్ కొరకు మండలంలో మొత్తం నాలుగు క్లస్టర్లు రుద్రంగి, మానాల, బడి తండా, దేగావతండాలో ఏర్పాటు చేశారు. సాయంత్రం 5గంటలు దాటిన నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు క్లస్ట ర్లముందు బారులు తీరారు. మండలంలో సర్పంచ్లకు గాను రుద్రంగిలో 15, మానాలలో 7, సర్పంచంలో 9, గైదిగుట్టతండాలో 2,అడ్డాబోరండాలో 2, దేగావతండాలో 4, వీరునితండాలో 1, బడితండాలో 9, రూప్లానాయక్ తండా 1, చింతమణి తండాలో 1, మొత్తం 99 మంది అభ్యర్థులు నామినేషన్లు 3 వేశారు. మండలంలో 86 వార్డులకు గాను 180 మంది వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ తెలిపారు.

## నామినేషన్ల జాతర...

చివరి రోజు పోటెత్తిన దరఖాస్తుదారులు!..

కోనరావుపేట మండలంలో అనూహ్య రద్దీ....

ఆఖరి ఘట్టానికి చేరిన ఎన్నికల ప్రక్రియ..

**కోనరావుపేట ప్రభాతవార్త** నస్థానిక ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ కోనరావుపేట మండలంలో శనివారం ఉధృతంగా ముగిసింది. నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరి తేదీ కావడంతో, మండల కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద అభ్యర్థులు మరియు వారి అనుచరులతో జాతర వాతావరణం నెలకొంది. మునుపెన్నడూ లేని విధంగా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో, కేంద్రం వద్ద క్యూలైన్లు భారీగా పెరిగాయి.వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి ఉదయం నుంచే పోటీ పడ్డారు.సమయం మించిపోతుందన్న ఆందోళనతో చివరి గంటల్లో కార్యాలయం వద్ద భారీగా క్యూలైన్ మొదలైంది రాత్రి 9 దాటిన నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు వేచి ఉన్నారు.

## ఎక్లాస్పూర్ సర్పంచుగా చేన్నవేన లత నామినేషన్



**మంథని రూరల్ ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ చివరి రోజున గ్రామ సర్పంచిగా చేన్నవేన లత సదానందం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధి కోసం తాను మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు దీక్ష దివాస్ మొదటి ఘట్టం

## మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర సాధనకు దీక్ష దివాస్ మొదటి ఘట్టమని మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ అన్నారు. దీక్ష దివాస్ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన దీక్ష దివాస్ కు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ వినోద్ కుమార్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ ఆనాడు నవంబర్ 29న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చుడో నేను సబర్మతి ఆశ్రమానికి నేను వచ్చుడో అని గాంధీజీ ఆనాడు అంటే ఈ అప్పు కట్టడానికి తప్పించుకోవడానికి సబర్మతి ఆశ్రమం నుంచి పారిపోయాడు అని గాంధీని నిందించారని అన్నారు. అలాంటి వారు ఆనాడు ఉన్నారు ఈనాడు ఉన్నారు అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు.పొట్టి శ్రీరాములు మరణించాక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారు బ్రతికున్నప్పుడు ఎందుకు ప్రకటించలేదు అన్నారు.సోనియా



గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యం చేయడం వల్ల వందలాది మంది చనిపోవడం జరిగిందన్నారు.సోనియాగాంధీని ఆనాడు ఇదే రేవంత్ రెడ్డి మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలిదేవత అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక సోనియా గాంధీకి కృతజ్ఞతలు చెప్పిన ఘనత కెసిఆర్ ది అలాంటి కేసీఆర్ ను నిందిస్తావా మహేష్ కుమార్ గౌడ్ అనిప్రశ్నించారు . మీరు ఎక్కడో మాట్లాడితే మేము పట్టించుకునే వాళ్లం కాదు గాంధీభవన్లో కూర్చుని కేసీఆర్ పై వ్యాఖ్యలు చేశావు కనుక మీ వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడని మేము భావిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తోట ఆగయ్య, మాజీ జడ్పీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ కళ,సెస్ చైర్మన్ రామారావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ లక్షీ  ్మనారాయణ, గూడూరి ప్రవీణ్, ఆకునూరి శంకరయ్య, దేవరకొండ తిరుపతి, బొల్లి రామ్మోహన్ నాయకులు పాల్గొన్నారు

# పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి లక్ష ్మణాచారి సమన్వయంతో శనివారం మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు, ఫిర్యాదు బాధ్యత వంటి అంశాలను వివరించారు. పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా




చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అంత్యక్రియలో పాల్గొన్న బెటాలియన్ కమాండెంట్ సురేష్ ..



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

17వ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న 2013వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ మంచికట్ల అభిలాష్ దురదృష్టవశాత్తు శుక్రవారం మరణించారు.దురదృష్టకర పరిస్థితుల్లో మృతిచెందిన ఘటనపై బెటాలియన్ పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.బెటాలియన్ అధికారులు,సిబ్బంది, అభిలాష్ కు నివాళులు అర్పించి,రెండు నిమిషాల మౌనాన్ని పాటించి బెటాలియన్ కమాండెంట్ సురేష్ అంత్యక్రియల్లో పాల్గొని అభిలాష్ భౌతికాయానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఎం. ఐ. సురేష్ మట్లాడుతూ అభిలాష్ విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన సిబ్బందిలో ఒకరిగా నిలిచారని విధి నిర్వహణలో ఎప్పుడూ ముందు ఉండేవాడని ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు..

# రాష్ట్ర స్థాయి పోటీకి విద్యార్థి ఎంపిక

ఇల్లంతకుంట,పభాతవార్త



విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2025లోఇల్లంతకుంట కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు శనివారం తమ ప్రతిభను ప్రదర్శించారు. వినూత్న ఆలోచనలు,శాస్త్రపరమైన విశ్లేషణ,మోడల్ ప్రదర్శనలోచూపిన నైపుణ్యంతో కె.అర్లిన్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ తెలిపారు.

# నేటి నుండి 8వ రాష్ట్ర జూనియర్ వాలీబాల్ క్రీడోత్సవాలు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్ల మినీ స్టేడియం లో 8వ రాష్ట్ర జూనియర్ వాలీబాల్ బాలబాలిక క్రీడోత్సవాలు నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అధ్యక్షుడు చెన్నమనేని శ్రీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 2 తేదీ వరకు 8 వ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాలీబాల్ క్రీడలకు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో నాలుగు కోర్టులు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు . తెలంగాణలోని పాత పది జిల్లాల నుండి క్రీడాకారులు ఈ క్రీడోత్సవంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. స్టేడియానికి 500 మంది క్రీడాకారులతో జరిగే క్రీడోత్సవాలకు డే అండ్ నైట్ క్రీడా పోటీలు జరిగేలా లైటింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు వసతి సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం, అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు . అత్యంత ఉత్సాహంగా జరిగే ఈ క్రీడోత్సవాలను తిలకించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష ్మణ్, రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చింతకింది శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాందాస్, జగిత్యాల వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు దేవదా ప్రభాకర్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములో అన్ని గ్రామాల్లో త్వరలో జరిగే సర్పంచ్ ఎన్నికలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్ ఐ అశోక్ పిలుపునిచ్చారు. మండలములోని ఆయా గ్రామాల్లోప్రజలకు ఎన్నికల నిర్వహణపై శనివారం అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలోప్రతి ఓటరుకు ఇష్టమున్న అభ్యర్థికి ఓటు వేసే స్వేచ్ఛ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా చెక్కు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వంతడుపుల,తాళ్లపల్లిగ్రామాల భాధిత కుటుంబాలకు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన చెక్కును ఎస్ బి ఐ మేనేజర్ నూకల రవి శనివారం అందించారు.గాలిపెల్లి గ్రామములో ఉన్న ఎస్ బి ఐ బ్రాంచ్ లోవంతడుపుల గ్రామానికి చెందిన సావనపెల్లి విజయ, తాళ్లపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు మల్లేశం గతములో భీమా చేసినట్లు మేనేజర్ నూకల రవి తెలిపారు.అనారోగ్య కారణాలతో ఇరువురు మరణించగా నామినీలు లస్మయ్య,కనుకవ్వలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున భీమా చెక్కు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీకాంత్ గౌడ్, కరుణాకర్,భాధితులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక

ఇల్లంతకుంట, ప్రభాతవా



మండలంలోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వికృతి లక్ష్మారెడ్డి శనివారం బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోమాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కండువా కప్పిఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోసిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బి ఆర్ ఎస్ నాయకులు,ఆరె కొంరెయ్య,గుండేటి ప్రశాంత్,అల్వాల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల వే బిల్లులు నిలిపివేత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ఇసుక అనుమతులు నిలిపివేయడంతో ట్రాక్టర్ యాజమానులు అయోమయంలో పడ్డారు. ఉదయం వే బిల్లులు ఉన్నాయని రెవెన్యూ అధికారులే అధికారికంగా ప్రకటించారు. ఇసుక ట్రాక్టర్ల వలన మానేరు నదిలో రైతుల బోరు మోటార్ల పైపులు పగిలిపోయాయని కొందరు స్థానిక రైతులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తాసిల్దార్ ఇసుక అనుమతులు నిలిపి వేశారని ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. రైతులతో ట్రాక్టర్ యాజమానులు వారికి జరిగిన నష్టాన్ని చెల్లిస్తామని చెప్పడంతో రైతులు అక్కడ నుండి వెళ్లిపోయారు. ఇట్టి విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి ట్రాక్టర్ యాజమాన్యాలు తీసుకువెళ్లారు. దీంతో తాసిల్దార్ రెవెన్యూ అధికారులను వే బిల్లులు ఇవ్వవద్దని వెనక్కు రావాలని సూచన మేరకు రెవెన్యూ అధికారులు తిరిగి వెళ్లిపోయారు. సుమారు 100కు పైగా ట్రాక్టర్లు ఇసుక లోడుతో కిలోమీటర్ మేర మండేపల్లి బతుకమ్మ ఘాట్ వద్ద నిలిచిపోయాయి. వాటిని ఖాళీ చేసి తిరిగి వెళితే తీవ్రంగా నష్టపోతామని లోడు ఉన్న ట్రాక్టర్లకు మాత్రమే వేబిలు ఇవ్వాలని కోరారు. సుమారు ఎనిమిది గంటలకు పైగా నిరీక్షి స్తున్న రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి సమాధానం రాలేదు. అనుమతులు ఇచ్చేంతవరకు ఇక్కడే వేచి ఉంటామని భీష్మించి కూర్చున్నారు. ఇకనైనా ట్రాక్టర్ యాజమానుల బాధలు గుర్తించి సంబంధిత జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు..

# డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలోని గోదావరి తీరాన ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని గోదావరి ఒడ్డున డంపింగ్ యార్డ్ తో సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం ప్రత్యేక రీసైక్లింగ్ నిపుణులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించి, కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రానున్న పుష్కరాలను అత్యంత వైభంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడతామని, అందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించి భక్తులకు సరిపడే సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. మండలంలో పోస్టుమార్టం



యూనిట్ ను ఏర్పాటు చేస్తామని, విద్యా ,వైద్య అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన కాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి, గరిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల టూ శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించండి

### మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను కోరిన
### పిసిసి సేవాదళ్ కార్యదర్శి బోగోజి ముకేష్ కన్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉత్తర తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షపరులు స్వాములు మకర విలక్కు, మకర సంక్రాంతి పూజలకు అయ్యప్ప స్వామి దర్శనానికై శబరిమలకు వెళ్తుంటారని జగిత్యాల నుంచి శబరిమలై కి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని పిసిసి సేవాదళ్ కార్యదర్శి బోగోజి ముకేష్ కన్నా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. శనివారం స్థానిక ఓ అయ్యప్ప పూజ కార్యక్రమాని హాజరైన మంత్రి కి ముకేశ్ కన్నా వినతిపత్రం అందజేశారు. వరంగల్, సికింద్రాబాద్ రైల్వే ప్రాంతాల నుంచి, ప్రైవేట్ వాహనాలలో శబరిమలకు వేలాది మంది భక్తులు పోతారని పేర్కొన్నారు. స్వాముల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్ డివిజన్ ప్రాంతాల్లో ప్రత్యేక రైలు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అదే జగిత్యాల నుండి వయా కరీంనగర్ మీదుగా నాందేడ్ నుండి శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించినట్లయితే నిజామాబాద్, జగిత్యాల్, కరీంనగర్ ప్రాంత అయ్యప్ప దీక్షపరులకు, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రైల్వే అధికారులకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ముకేశ్ కన్నా విన్నవించారు. సమస్యను సావధానంగా విన్న మంత్రి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జగిత్యాల నుండి శబరిమలకు అయ్యప్ప దీక్ష స్వాములకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని సికింద్రాబాద్ జీఎం దృష్టికి వెంటనే సమస్యను తీసుకెళ్లి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పిస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డిసిసి జగిత్యాల అధ్యక్షులు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, తోపాటు పెద్ద సంఖ్యలో స్వాములు తదితరులున్నారు.

## రెండో విడత నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్స్ 30వ తేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నందున రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, కార్యదర్శులకు నామినేషన్ల ప్రక్రియపై సమావేశం ఏర్పాటు చేశారు నామినేషన్ కు సంబంధించి రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సూచించిన ప్రొఫార్మాలను మెటీరియల్ను రిటర్నింగ్ ఆఫీసర్లకు అప్పగించడం జరిగింది ఈ సమావేశంలో ఎంపీడీవో రమాదేవి ఎంపీ ఓ రవిబాబు పర్యవేక్షకులు చౌడార పు గంగాధర్ పాల్గొన్నారు.

## ఆరెంజ్ డే వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా పట్టణంలోని స్లేట్ హైస్కూల్లో ఆరెంజ్ డే వేడుకలు శనివారం నాడు అట్టహాసంగా జరిగాయి ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి రాజ్యలక్ష్మి ్మ రెడ్డి ప్రిన్సిపల్ స్వప్న పాల్గొన్నారు. ఈ వేడుకలను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ సాధారణంగా ఆరెంజ్ డే వేడుకలను శీతాకాలంలో జరుపుకుంటారు ఈ వేడుకలు చాలా ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని అన్నారు. పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ సాధారణంగా రైతులు వానకాలం పంట బాగా పండిందని ఆనందంతో నిర్వహించుకుంటారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థిని విద్యార్థులు ఆరెంజ్ కలర్ దుస్తులు ధరించుకొని పలువురుని ఆకర్షించారు అదేవిధంగా కొంతమంది విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### కుటుంబ సభ్యులను
## పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన పేరుమాండ్ల బాపన్న గుండెపోటుతో మరణించగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు వెంట సీనియర్ నాయకులు మహేశ్వ రరావు మాజీ సర్పంచ్ మహే శ్వరరావు పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు హరికిషన్ రావు మాజీ ఎంపీటీసీలు పరశురామ్ గౌడ్ అంకతి రాజన్న పాక్స్ డైరెక్టర్లు రామన్న లక్ష్మణ్ నేరెళ్ల రాజన్న ఉన్నారు.

# జగిత్యాల వార్త



## పొలాస లో విద్యుత్ సిబ్బంది పొలం బాట

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ టీజీ ఎన్ పిడిసిఎల్ పొలాస సెక్షన్ ఏఈ బి.సుందర్ ఆధ్వర్యంలో పొలాస గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏఈ సుందర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న స్టార్టర్ ఇనుప డబ్బాలు తీసేసి ప్లాస్టిక్ డబ్బాలు పెట్టుకోవాలని సూచించారు ఐఎస్ఐ స్టాండర్డ్ ఉన్న మోటార్లు, పంపుసెట్లు మాత్రమే వాడాలని రైతులు తప్పకుండా ప్రతి స్టార్టర్ బాక్స్ లో ఒక కెపాసిటర్ అమర్చుకోవాలని సూచించారు. కెపాసిటర్ అమర్చుకోవడం వలన ట్రాన్స్ఫార్మర్లపై గాని మోటార్ పై గాని భారం పడకుండా కెపాసిటర్లు పనిచేస్తాయని కరెంట్ ప్రమాదాల బారిన పడకుండా ఇనుప డబ్బాలు తీసి వేసి ప్లాస్టిక్ డబ్బాలు అమర్చుకుంటే విద్యుత్ ప్రమాదాలను చాలా వరకు అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలాస లైన్స్పెక్టర్ బి రవిశంకర్ రావు, పొలాస ఏఎల్ఎం మహేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన డిసిసి అధ్యక్షునికి సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో ఇటీవల డిసిసి అధ్యక్షునిగా నియమింపబడిన పొలస జంగి నందాయ్యను ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, ఘన సన్మానం జరిపారు. ఈనాటి కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు బాసెట్టి లవ కుమార్, ఆలయ ఫౌండర్స్ మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, ఆలయ అర్చకులు మేడిశెట్టి రాజన్న శర్మ, రుద్రంగి గోపాలకృష్ణశర్మ, శశాంక్ మోలి శర్మ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ నారాయణ దాసు ఆశ్రమంలో
## ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని శ్రీ నారాయణ దాసు ఆశ్రమంలో ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. భజనలు, దాసు గారికి విశేష పూజలు, మరియు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు, వచ్చిన భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు, ఈనాటి కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు నూనె శ్రీనివాస్, పుత్తూరు ఈశ్వర్, గుండ నాగరాజు, గుండా నరేష్, రాజేషుని శ్రీనివాస్, ఎలగందుల కైలాసం, గుడికందుల శ్రీనివాస్, అలిశెట్టి వినోద్, గంప రామేశం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జనావాసాల్లో వైన్ షాప్ దుకాణం వద్దు

❖ వేరే ప్రాంతానికి తరలించాలని ఆవేదన

❖ కొత్త దుకాణం వెంటనే అపాలని డిమాండ్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా జనావాసాల్లో నిర్వహిస్తున్న వైన్ షాపు నిర్వహణ వెంటనే రద్దు చేయాలని లేదంటే వేరే ఇతర ప్రాంతానికి తరలించాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వైన్ షాప్ నిర్వహణ అన్ని వర్గాల వారికి ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. ముఖ్యంగా ఈ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు వైన్ షాప్ వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. రోడ్డు మీదనే వైన్ షాప్ కావడంతో ప్రధాన రహదారి పై నిత్యం వందలాది సంఖ్యలో వెళ్లే వాహనాలతో పొల్యూషన్ తో పాటుగా గంటలపాటు ట్రాఫిక్ స్తంభించడం వలన నడవడానికి సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ప్రభాతవార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ఉదయం మొదలుకొని రాత్రి 11 గంటల వరకు వైన్ షాప్ నిర్వహణ కొనసాగడం వలన కనీస అవసరాలకు బయటకు రాలేని పరిస్థితి దాపురించిందని ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ వలన వచ్చే సౌండ్లు, హారన్ లతో చిన్నపిల్లలు వృద్ధులకు ఆరోగ్య సమస్యలు



వస్తున్నాయని, డిసెంబర్ ఒకటో తేదీ నుండి వచ్చే నూతన వైన్స్ విధానంలో కొత్త యాజమాన్యం కచ్చితంగా నిర్మానుష్య ప్రాంతంలోకి వైన్ షాపును తరలించాలని లేదంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చిగురుమామిడి ప్రజలు కోరుతున్నారు. ఇదే ప్రాంతంలో ప్రమాదకర క్రాసింగ్ మూలమలుపు ఉండడం వల్ల తరుచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఇరువైపులా రోడ్డు ఇరుకుగా ఉండటం కూడా ప్రమాదాలకు ఆస్కారంగా మారింది. అధికారులు ఇట్టి సమస్యను పరిగణలోకి తీసుకొని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కొత్త వైన్ షాప్ ను ఈ స్థలం నుంచి మరొక స్థానంలోకి మార్చాలని చిగురుమామిడి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

చిగురుమామిడి, ప్రభాత వార్త:




బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ గా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా బండి సంజయ్ కుమార్ అనేక నిధులు తెచ్చి పార్లమెంటు లోని గ్రామాలను అభివృద్ధి చేశారని, చిగురుమామిడి మండలం లో ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు ప్రజల త్రాగు నీటి అవసరం కోసం బోర్లు ఇందుర్తి నుండి సుందరగిరి ఇందుర్తి నుండి హుస్నాబాద్ వరకు 39 కోట్లతో సి ఆర్ ఐ ఎఫ్ నిధులతో రోడ్లు, పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ళు, పరీక్ష ఫీజులు మండలం లోని అన్ని గ్రామాల కు సీసీ రోడ్లు కమ్యూనిటీ భవనాలకు నిదులిచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. గత పదకొండు సంవత్సరాలుగా గ్రామాలకు నిధులిచ్చి అభివృద్ధి చేసింది బీజేపీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కోసం మాత్రమే ఈ ఎన్నికలు ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని రేపు సర్పంచులు గా గెలిచిన తర్వాత కూడా గ్రామాలను అభివృద్ధి చేసేది కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారనే అని కాబట్టి చిగురుమామిడి మండలం లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్, పన్యాల శ్రీధర్ రెడ్డి, కంది శంకర్, గందె చిరంజీవి, నక్క రాజేందర్, శ్యామకూర మోహన్ రెడ్డి, శ్యామకూర మోహన్ రెడ్డి, దొంత కర్నాకర్, కల్వల సంపత్ రెడ్డి, సిద్దెంకి అనిల్, పైసా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

### -మండల ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిలపు రమేష్

మానకొండూర్, ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు గుగ్గిలపు రమేష్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులతో మండల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పోటీ చేసే అభ్యర్థులు ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష ్మణ



చారి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి శ్రీనివాస్, జిల్లా నాయకులు సిరిసిల్ల చంద్రయ్య, మండల నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, కత్తి ప్రభాకర్ గౌడ్, వుషకోయల రమేష్, నందగిరి బలరాం, రావుల తిరుపతి, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మార్క సుమతి, గాడిచర్ల భూమయ్య, కొల శ్రీనివాస్, కొండ్ర సురేష్, దొంగల శ్రీధర్, ఆకుల నాగరాజు, తాడూరి కిరణ్ రెడ్డి, మర్రి అంజి, మారం సంపత్, పూసాల సాయికుమార్, అడెపు విజయ్ , ఆవుదరి విజయ, ఆడెపు రజిత, గంగదేవి శ్రీనివాస్, ముత్యం వినయ్, మందల రాజిరెడ్డి, సింగారపు కుమారస్వామి, ఆరెపల్లి క్రాంతి, ఉప్పు సాయినితీష్, గుండేటి లక్షీ ్మనారాయణ, కొత్తకొండ సాయి నెల్లి రాజు, మట్టపల్లి శంకర్, ఆకుల నాగరాజు, యుగేందర్, కార్యకర్తలు

# కరీంనగర్ వార్త

## పదవీ విరమణ అధికారులకు సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కరీంనగర్ కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఆర్.ఎస్సై కాంతయ్య, ఎస్సై అజ్మత్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ భీంరావు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ భీంరావు స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురు ఎస్సైలకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) మేడ కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అచీవర్స్ విద్యార్థుల ఉజ్వల పార్క్ సందర్శన


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన ఒకటి, రెండవ తరగతుల విద్యార్థులు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఉజ్వల పార్కును శనివారం సందర్శించడం జరిగిందనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్శనలో విద్యార్థులకు మొక్కలపై, ప్రకృతిపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు తరగతి గదిలోనే విద్యను బోధించడం కాకుండా ఇలా క్షేత్రస్థాయిలో వివిధ పరిసరాలను సందర్శించడం ద్వారా ప్రత్యక్షంగా వారు నేర్చుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి తెలియజేశారు. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాలు ఆట విడుపుగా ఉపయోగపడి చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు.

## రాష్ట్ర స్థాయికి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:** ఉమ్మడి కరీంనగర్ లో జిల్లా స్థాయి లో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలో అండర్ 17 విభాగం లో నిజామాబాద్ పాఠశాలకు నందు, శర్వాణి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయినట్లు జిల్లా పాఠశాల క్రీడలా సెక్రటరీ నర్రా శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలు ఆదిలాబాద్ లో రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలకు వెళ్తున్నట్లు పాఠశాల పీడీ అజయ్ కుమార్ తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాబోద్దీన్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



## ఆల్ ఇండియా పోలీస్‌మీట్‌కు ఎంపికైన వినిత్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



చిన్ననాటి నుండి క్రీడలపై మక్కువ పెంచుకున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారుడు మోట పోతుల వినిత్ గత పది సంవత్సరాలుగా హాకీ క్రీడలో అంచెలంచెలుగా ఎదుగుతూ, జిల్లా, జోనల్ అంతరాష్ట్ర స్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎంపికై ఇటీవల జరిగిన హాకీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి కొద్దిరోజుల్లో జరుగనున్న గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లో ఆల్ ఇండియా హాకీ పోలీస్‌మీట్‌కు వినిత్ తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. డిసెంబర్ నాల్గోవ తేది నుండి 15వ తేది వరకు గుజరాత్‌లో హాకీ పోలీస్ మీట్ స్పెషల్ ఆర్మడ్ రిజర్వ్ పక్షాన వినిత్ అడనున్నారు. ప్రస్తుతం హైద్రాబాద్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వినిత్ పోలీస్ టీం తరుపున ఆడనున్నారు. వినిత్ అంతరాష్ట్ర క్రీడలకు ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్రప్రసాద్, హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కొలిపాక శంకర్, కార్యదర్శి బొడిగే తిరుపతి, ఉపాధ్యక్షులు బూసాల శంకర్, సాయికృష్ణలతో పాటు పలువురు క్రీడకారులు హర్షం వ్యక్తం చేసారు.

## రాష్ట్ర స్థాయి రక్బీ పోటీలకు ఎంజెపి విద్యార్థినీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో ఈనెల 29 నుండి డిసెంబర్ 1 వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ - 17 రక్బీ పోటీలలో హుజురాబాద్ ఎంజెపి పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి శారద, పిఈటి చిరుత కవితలు తెలిపారు. పాఠశాల విద్యార్థినీలు రక్బీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఆడి అత్యధిక ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన పి. అంకిత, యు. అక్షిత, వి. శ్రీవిద్య, బి. అక్షిత లను పలువురు అభినందించారు.

-- రక్బీ లో చెల్పూరు విద్యార్థుల ప్రతిభ...

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో చదివే ఇద్దరు విద్యార్థులు రక్బీ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లో పోటీలకు ఈ హర్షవర్ధన్, జి. శ్రీశాంక్ లు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం ఈ. అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్ లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పాడి పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన రెడ్డిరాజుల ఓదెలు శనివారం మృతి చెందగా తమ నాయకులతో పాటు రజక కులస్తుల ద్వారా సమాచారం అందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు స్థానిక నేతలు మాజీ సర్పంచ్ నీల కుమార్, తాళ్ళపల్లి మహేష్, ఓరెం క్రాంతితో పాటు తదితరులు ఉన్నారు.



## మహిళా చట్టాల పై అవగాహన అవసరం

-- మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** మహిళలపై నానాటికి హింస పెరుగుతున్నందున మహిళా చట్టాలపై అవగాహన అందరికి అవసరమని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళల పై జరుగు తున్న హింస, బాల్య వివాహల పై మున్సిపల్ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దురాచారమైన బాల్య వివాహాలను అడ్డుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ మహిళల పై జరుగుతున్న హింస నానాటికి పెరుగుతోందని, దీనిని తగ్గించాలంటే ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో వాటిని అరికట్టడానికి ప్రయత్నించాలని అన్నారు. మహిళా చట్టాలు, హింస గురించి, 181 ఉచిత నెంబర్ గురించి శిక్షణ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ఐసిడిస్ సూపర్ వైజర్ రమ్య, నష ముక్తు అభియాన్ తిరుపతి పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధి చెందాలంటే... బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

-- మాజీ మేయర్ సునీల్ రావు



**వీణవంక, ప్రభాత వార్త:** రేపు జరుగబోయే సర్పంచుల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలభివృద్ధి జరుగుతుందని కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కేంద్రము లో మోడీ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పంచాయతీల్లో ఒక చీపురు కట్టా కొనాలన్నా కేంద్రం నిధులు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. మన ఎంపి, కేంద్ర హోం శాఖ మంత్రి సంజయ్ గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని అన్నారు. మీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే స్వంతంగా ఫండింగ్ పెడతామని తెలియజేస్తామని అన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు స్థానిక ఎంపి ప్రత్యేక నిధుల చొరవతో మీ గ్రామాలభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, గొడుగు వినోద్, మడుగూరి సమ్మిరెడ్డి, రవీందర్, కొండల్ రెడ్డి, చేతి వెంకటేశ్వర్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరికలు

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి అసినిపర్తి శోభ బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీ లోకి చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అలాగే లింగంపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కొప్పుల నరేష్ తో పాటు మరికొంతమంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ లు డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్ నాయకులు బైరగో ని రమేష్, ప్రసాద్, కుసుంబ జనార్ధన్, ముద్రగోల వెంకటేశం, పులి మనోహర్, ఎండి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.




## కమలాపూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆన్‌కార్ అశోక్ నామినేషన్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆన్‌కార్ అశోక్ చివరి రోజు అరగంట ముందు నామినేషన్ దాఖలు చేశారు. ప్రథమ శ్రేణి నాయకులు సర్పంచ్ బరిలో నిలిచేందుకు ముందుకు రాకపోవడంతో కాంగ్రెస్ ఉనికి చాటేందుకు చివరి సమయంలో నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు. రాష్ట్రంలో అధికార పార్టీ హవా కొనసాగుతున్న తరుణంలో కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ బరిలో కాంగ్రెస్ అభ్యర్థులు లేకపోవడం గమనార్హం. బలమైన కాంగ్రెస్ అభ్యర్థులను గుర్తించడంలో సీనియర్ నాయకులు విఫలం కాగా ఇదే పరిస్థితి పలు గ్రామాల్లో కొనసాగుతుంది. కమలాపూర్ కాంగ్రెస్ లో తాజా పరిణామాలపై కాంగ్రెస్ క్యాడర్ వ్యక్తం చేయగా ఇది కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద సవాలుగా మారిందని తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు మార్గనిర్దేశం

కెరియర్ గైడెన్స్ అట్ల శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర స్థాయి కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ లో రిసోర్స్ పర్సన్ లు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం రోజున హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం లో నిర్వహించిన 500 కెరియర్ కార్డ్స్ మరియు మై కెరియర్ అడ్వైజర్ ఆప్ పై రాష్ట్ర స్థాయి కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు వోదెల శివకుమార్, సొరుపాక ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలోనే కాకుండా, పాఠశాల దశలోనే కెరీర్ గైడెన్స్ అందించడం అత్యవసరం. ప్రతి విద్యార్థి యొక్క ఆసక్తులు, వ్యక్తిత్వం, నైపుణ్యాలు, సామర్థ్యాలను శాస్త్రీయంగా విశ్లేషించి వారికి సరైన మార్గనిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్ లో తప్పుడు ఎంపికలను తగ్గించవచ్చని తెలిపారు. అట్ల శ్రీనివాస్ రెడ్డి, వోదెల శివకుమార్, సొరుపాక ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు మార్గనిర్దేశం చేయడంలో కెరీర్ గైడెన్స్ ఎంతో కీలకం అని, వర్క్‌షాప్‌లో కెరీర్ గైడెన్స్ ప్రాముఖ్యత, 500 కెరీర్ కార్డ్స్ వినియోగ విధానం, విద్యార్థులకు కెరీర్ ఎంపికలో శాస్త్రీయ పద్ధతులు, మై కెరియర్ అడ్వైజర్ ఆప్ అమలు విధానాలపై చర్చ జరిగింది అని తెలిపారు. ఈ వర్క్ షాప్ యందు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ భరణి యూనిసెఫ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ బృందా పిల్లై, ఎన్.సి.ఈ.ఆర్.టి పంకజ్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

# సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమే

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

తమ కుటుంబ క్షేమం కన్నా.. సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమిషనరేట్ ఆర్మ్డ్ బెల్లంపల్లిలో ఎఆర్ ఎస్ఐగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఫారికోద్దిన్‌ను కమిషనరేట్‌లో శనివారం సిపి అంబర్ కిషోర్ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని అన్నారు. ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు ఇప్పటి నుండి వారి



కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఓ శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్ మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతోపాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

**-టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**

**-ఉద్యోగ విరమణ పొందిన టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు, ఉద్యోగ సంఘాల జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగ సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ అన్నారు. టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ ఉద్యోగ విరమణ, షష్టిపూర్తి మహోత్సవం టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై ఉద్యోగ విరమణ పొందిన, షష్టి పూర్తి చేసుకుంటున్న టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ పద్మజ దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పదవీ విరమణ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడం ఈ మధ్య చూడలేదని, పదవి విరమణతో పాటు షష్ఠి పూర్తి జరపడం కొత్త సంప్రదాయమని కొనియాడారు. అలాగే ఉద్యోగుల సమస్యలు తీరాలంటే ఉద్యోగులందరూ కలిసి రావాలని, సంఘాలకు నాయకులకు అండగా నిలవాలని, ఉద్యోగ సమస్యలు తీర్చడానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని, పెద్దపల్లి జిల్లాను శంకర్ నాయకత్వంలో



అద్భుతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పిఎఓ ప్రభాకర్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస చారి, ఈఈ ప్రసాద్, ఈఈ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ మధుమతి, గెజిటెడ్ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత రెడ్డి, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పెద్దపల్లి జిల్లా టిఎన్‌జిఓ అర్బన్ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, గతంలో కార్యదర్శిగా పనిచేసిన సందీప్ రావు, రాజనరేందర్, హాస్టల్ వెల్ఫేర్ తరఫున రమేష్, పిస్క సత్యనారాయణ బంధువర్గం, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విధ్వంస రచనను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఇసుక మాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు

గుంపుల చెక్ డ్యాంపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ చేపట్టాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమ వాధనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత శాఖలకు ఇరిగేషన్ శాఖకు రూ.25 లక్షలు, మైనింగ్ శాఖకు రూ.25 లక్షల చొప్పున మొత్తం రూ.50లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండిరగ్‌లో ఉందన్న వారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుక దోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరు చెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

### రైతుల కంట కనీరు తూడిచేదెవరు

చెక్ డ్యాం పేల్చి వేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు. రూ.వందల కోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాంలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యాంను పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కి ఓట్లు అడిగే హక్కు లేదు

**టీఆర్ఎస్‌డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని టీఆర్ఎస్‌డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల్లో సగం కూడా అమలు చేయని ప్రభుత్వంపై



ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు.

### ఉద్యమకారుల హక్కులు ఎక్కడ?

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు ..25,000 పెన్షన్, రైలు-ఆర్టీసీ ప్రయాణ పాసులు ఇస్తామని మాట ఇచ్చినా.. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదన్నారు. "ఉద్యమకారులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు.. ఇప్పుడు వాళ్ల ముఖాన ఎలా చూస్తారు?" అని ప్రశ్నించారు.

## పెద్దపల్లి వార్త

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమని పలువురు వక్తలు అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఈపిజిహెచ్ దాసి రాజేశం శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో ఆయనకు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి ఆధ్వర్యంలో గని అధికారులు, తోటి ఉద్యోగులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. 39 సంవత్సరాలుగా ఆయన సింగరేణిలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రావుల పాపయ్య, అధికారులు బైరి రమేష్, మధు, అజయ్ కుమార్, పోలు రాజు, నాయకులు శేఖర్, ప్రవీణ్ రెడ్డి, కొండల్ రెడ్డి, కొలిపాక సారయ్య, ఏం ప్రభాకర్ రెడ్డి, రాజన్న, రామచంద్రరావు, రవికుమార్, శ్రీనివాస్, తిరుపతి, నాగరాజు రవికుమార్, శ్రీనివాస్, కుందారపు బాపన్న తదితరులున్నారు.

# బీఎంఎస్‌లో కి చేరికలు

గోదావరి ఖని, ప్రభాత వార్త:



యూనియన్ పనితీరుకు ఆకర్షితులైన గోదావరిఖని 11 ఇంక్లైన్ గని (జీడీకే 11 ఇంక్లైన్) కి చెందిన 15 మంది కార్మికులు బీఎంఎస్‌లో చేరారు. ప్రాంతీయ కార్యదర్శి సాయవేణి సతీష్ పర్యవేక్షణలో, పిట్ కార్యదర్శి పోతరాజు భాస్కర్ ప్రోత్సాహంతో వీరు సంఘంలో చేరినట్లు తెలిపారు. యూనియన్ లో చేరిన వేల్పుల లక్ష్మణ్ యాదవ్, శివ సాయిరాం, వంశీకృష్ణ, నవీన్, శైలేందర్, శ్రీకాంత్, చరణ్ రాజ్, తదితరులకు అధ్యక్షులు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, రామగుండం1 కోశాధికారి గంగిశెట్టి నరసింహులు, సంయుక్త కార్యదర్శులు సంఘోని సాంబయ్య, బోడకుంట్ల రాజేశం, నిర్మాణ కార్యదర్శులు రాజశేఖర్, జనగామ తిరుపతి, వివిధ పిట్ కార్యదర్శులు పెంచాల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, చెన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలి

**-జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

డిసెంబర్ 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు న్యూ స్కీం పథకం క్రింద, 9 నుంచి 10వతరగతి వరకు రాజీవ్ విద్యా దీవెన పథకము క్రింద గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రిమెట్రిక్ స్కాలర్షిప్ ఈపాస్ లాగిన్ లో డిసెంబర్ 31 లోపు రిజిస్ట్రేషన్ చేసి హార్డ్ కాపీలను జిల్లా గిరిజన అభివృద్ధి ఆధికారి కార్యాలయం కరీంనగర్ గారికి త్వరితగతిన సమర్పించాలని, ఇతర వివరాలకు 9502664044 ఫోన్ నెంబర్ నందు సంప్రదించ గలరని గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికే పట్టం కడతామంటున్న ప్రజలు

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం కురిక్యాల గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కదారి కనకయ్య, సర్పంచ్ అభ్యర్థి కదారి రేణుక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని, 70 నుండి 80 శాతం సర్పంచ్, వార్డు స్థానాలను గెలుచుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం కురిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ కదారి కనకయ్య, సర్పంచ్ అభ్యర్థి కదారి రేణుక, 200 మందితో ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, మండలం లోని మధురానగర్ ప్రజా కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 ఏళ్లలో గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం కుంటూ పడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాల్లో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మేర్గ కొండయ్య, అర్కుటి లింగయ్య, ఒగ్గరి శ్రీనివాస్, జవ్వాజి మహేందర్,కవిత, పాల్గొన్నారు.

# దేశాయిపేట గ్రామ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### సర్పంచిగా వడ్లకొండ తిరుమల

### ఉపసర్పంచిగా సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి

### వార్డు సభ్యులందరూ ఏకగ్రీవం







**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని దేశాయిపేట గ్రామం సర్పంచ్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయింది గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సర్పంచ్ గా వడ్లకొండ తిరుమల ఉప సర్పంచ్ గా సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వార్డు సభ్యులుగా ఓడ్నాల శశిధర్ పెరుమాండ్ల పద్మ కనకం తార గొడుగు నరసయ్య పెరుమండ్ల రేణుక ఎలుక పల్లి గంగరాజు పెరుమండ్ల శిరీష లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు చొప్పదండి మండలంలోని ఈ దేశాయిపేట గ్రామం గతంలో రాష్ట్రపతి నుండి నిర్మల్ పురస్కార అవార్డును అందుకుంది గ్రామంలోని ప్రజలంతా సంఘటితమై పలు కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలిచారు ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎన్నికైన సమయంలో దేశంలోని పలు రాష్ట్రాల బృందాలు దేశాయిపేట గ్రామాన్ని సందర్శించి స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు ఇదే కోవాలో మళ్ళీ గ్రామస్తులంతా ఒక తాటిపై ఉండి గ్రామాన్ని ఏకగ్రీవం చేసుకోవాలని పాలకవర్గాన్ని మొత్తాన్ని ఏకగ్రీవం చేసుకొని ఆదర్శంగా నిలిచారు సందర్భంగా నూతనంగా సర్పంచిగా ఎన్నికైన సర్పంచ్ వడ్లకొండ తిరుమల మాట్లాడుతూ పాలకవర్గ సభ్యుల సహకారంతో శాసనసభ్యులు మంత్రుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని అన్నారు గ్రామపంచాయతీ పాలకవర్గం అంత ఏకగ్రీవం కావడంతో ఇక దేశాయిపేటలో ఓటు వేసే కార్యక్రమం లేదు ఈ సందర్భంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ప్రజలను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు

# జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

### మల్యాల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్, ఇన్స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు, హనాయి టవర్, ప్లాస్టిక్ నియంత్రణ, చేపల వ్యర్థాల నుండి ఎరువుల తయారీ, వ్యర్థ పదార్థాలు నిర్వహణ మొక్కల ప్రత్యామ్నాయాల అంశాలపై ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలిపారు, ఈ సందర్భంగా బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఏ లక్ష ప్రథమ స్థానం సాధించగా, ఎంపీసీ విద్యార్థి శరణ్య ప్రథమ స్థానం నిలిచిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, గైడ్ టీచర్ లుశారద ,అనిత, నాగరాజు పాల్గొన్నారు

# రాత్రి వరకు కొనసాగిననామినేషన్ల స్వీకరణ

చందుర్తి ప్రభాతవార్త గ్రామ పంచాయతీ సర్పంచుల, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఘట్టం శనివారం రాత్రి వరకు కొనసాగింది, రాత్రి 9 గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించారు. ఐదు గంటల వరకే నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి లైన్లో కూర్చుండబెట్టారు, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల రెండు రోజులపాటు మంద కోడిగా సాగిన నామినేషన్ల పర్వం చివరి రోజు శనివారం మంచి రోజు కావడంతో అధిక సంఖ్యలో తరలివచ్చి సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లను చేశారు. నామినేషన్ల స్వీకరణకు సమయం సాయంత్రం 5 గంటల వరకే గడువు ఉండడంతో ముందస్తుగానే పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలకు చేరుకున్నారు. నామినేషన్ల సమయం ముగియడంతో కేంద్రాల గేట్లకు ఆధికారలు తాళాలు వేశారు, నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఐదు గంటల లోపు ఉన్నవారికి కొన్ని కేంద్రాలలో టోకెన్లను అందజేసి రాత్రి 9గంటల తర్వత కూడ నామినేషన్లను అభ్యర్థుల నుండి రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. సర్పంచుల కోసం 111, వార్డు సభ్యుల కోసం 394 దరఖాస్తులు వచ్చినట్లు మండలాధికారులు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



చొప్పదండి వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గన్ను శ్రీనివాస్ రెడ్డి

### చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, గన్ను నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో రాజకీయ జోక్యంపై వైద్య సిబ్బంది నిరసన

### తమకు రక్షణ కల్పించాలని సిఐ కి వినతి



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతిరోజు వచ్చే రోగులతో పాటు, గర్భిణీలకు పలు పరీక్షలు నిర్వ హిస్తుండగా, ఆరోగ్య కేంద్రంలో రాజకీయ జోక్యం కలగడం, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ని బెదిరింపులకు పాల్పడడం వల్ల తాము భయభ్రాంతులకు మానసిక ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొంటూ, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనిక తో పాటు ఏఎన్ఎంలు, సిబ్బంది పీహెచ్ సీ ముందు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు, అనంతరం వారు స్థానిక సీఐ నీలం రవి ని కలిసి ఫిర్యాదు చేశారు, ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు, గర్భిణీలకు వైద్య సేవలతో పాటు రక్త పరీక్ష నమూనాలను చేపడుతున్నామని, ఈ క్రమంలో శనివారం ఓ రోగి కి వెంటనే బ్లడ్ టెస్ట్ రిపోర్ట్ లు ఇవ్వాలని రాజకీయ నాయకులు వారి అనుచరు లు బలవంతం చేశారని, దీనివలన క్రమ పద్ధతిలో సేవలు పొందలేక పోతున్నారని వారు పేర్కొన్నారు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తరచూ రాజకీయ నాయకులు వారి అనుచరుల జోక్యం వల్ల ఇబ్బందులు ఎదు ర్కొంటున్నా మని , తమకు రక్షణ కల్పించవలసిందిగా వారు సీఐ కివిజ్ఞప్తి చేశారు

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో బండపల్లి విద్యార్థి ప్రతిభ

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఎన్, వర్షిత్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచారు, విద్యార్థి తయారుచేసిన ఫ్రీ ఎనర్జీ వాటర్ పంప్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య సెక్టర్ ఆఫీసర్స్ పద్మజ, శైలజ వర్షిత్ కు మెమొంటో అందజేశారు, బండపల్లి పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, భూపతి గైడ్ టీచరుగా వ్యవహరించారు, విద్యార్థి వర్షిత్ ను ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తుల అభినందించారు.

# ప్రభుత్వం బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి**

**-వేములవాడలో ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సమావేశం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా బీడీ, సిగార్, టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంగం జాతీయ కౌన్సిల్ సమావేశాలను వేములవాడ మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంటి. బాలరాజు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ జాతీయ కౌన్సిల్ సమావేశలకు ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ నాయకులు విలాస్ ,బీడీ సంగం రాష్ట్ర ఇంచార్జ్ మంద సుదర్శన్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీవిశ్వనాదం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పాల్గొని మాట్లాడుతూ దేశం లో బీడీ పరిశ్రమ 14 రాష్ట్రాలలో విస్తరించి ఉందని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 1965 లో తెలంగాణ లో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి కార్మికులతో అనేక పోరాటాలు చేసి, కనీస కూలీ, పిఎఫ్, బోనస్, ఆదివారం, పండగ సెలవులు, కరువుబత్యం, కనీసం పెన్షన్ తదితర హక్కులు సాధించుకున్నామని అన్నారు. ప్రధానంగా దేశంలో వెయ్యి బీడీలకు 300రూపాయలు ఇవ్వాలని, పరిశ్రమలో కాంట్రాక్టు పద్దతి రద్దు చేయాలని, పదవీవిరమణ అనంతరం గ్రాట్యుటీ డబ్బులు ఇవ్వాలని, 26




రోజులు పని దినాలు కల్పించాలని, మంచి తునికాకు సరఫరా చేయాలని, ప్రతి జిల్లాలో సంక్షేమ దవాకానా ఏర్పాటు చేసి, సంక్షేమ పతకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమ పై ఆంక్షలు తొలగించి, జీఎస్టీ పన్నును తగ్గించాలని, ఈపీఎఫ్ఓ ద్వారా కనీసం పెన్షన్ 5 వేలు ఇవ్వాలని, గతంలో మాదిరిగా వేతనాలు బ్యాంకు ద్వారా కాకుండా, చేతికి ఇవ్వాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పిన విదంగా 4 వేల జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీడీ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జ వేణు, శ్రీగాద దేవదాసు, వడ్డెపెల్లి లక్ష్మన్, పండుగ పోచమల్లు, సుంకణపెల్లి శాంతా, గాజుల రాధ తో పాటు దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కోనరావుపేట మండలంలోని పలు ఆర్ఓ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. మండలంలోని కొలనూరు, మల్కపేట, కోనరావుపేట ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులు పకడ్బందీగా అభ్యర్థులు చూపెట్టాలన్నారు. ఆయన వెంట జడ్పీ సీఈవో వినోద్ కుమార్, నోడల్ అధికారి భారతి, ఎంపీడీఓ స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్

**- వేములవాడలో ఘనంగా దీక్షా దివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమానికి దీక్ష దివాస్ ఊపిరి పోసిందని, తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో ముందుకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. వేములవాడలో శనివారం దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ నినాదాలతో మారుమోగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, వార్డు నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు రుద్రంగి విద్యార్థి ఎంపిక

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థి ముక్కెర అక్షయ (9వ తరగతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలోశనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రతిభ కనభరచి రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషను ఎంపిక అయినట్లు రుద్రంగి కేజీబీవీ ప్రత్యేక అధికారిమంకు వనిత తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి మంకు వనిత మాట్లాడుతూ 202526 సంవత్సరంకు గాను జిల్లా స్థాయి ఎగ్జిబిషన్లో ప్లాస్టిక్‌పదార్థాలను ఏ విధంగా తొలగించాలి అనే అంశంపై సెమినార్ ఇవ్వగా ఉత్తమ ప్రతిభ కనభరచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యిందన్నారు.జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రతిభ కనభరచిన ముక్కెర అక్షయను ఉపాధ్యాయులు అభినందించారు.

## భక్తుల రద్దీ దృష్ట్యా సౌకర్యాలపై పరిశీలించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా సౌకర్యాలపై ఈఓ రమాదేవి శనివారం పరిశీలించారు. సేవా టికెట్లు, క్యూలైన్లు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరిశీలిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ సిబ్బందికి ఈఓ పలు సూచనలు చేశారు ఈఓ వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ ఎడ్ల శివ సాయి, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులున్నారు.

## కోనరావుపేట ఎన్నికల ఆర్వో సస్పెండ్

కోనరావుపేట ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్రావును సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు ఎంపీడీవో స్నిగ్ధ తెలిపారు. కోనరావుపేటలో విధులు నిర్వర్తిస్తున్న రిటర్నింగ్ అధికారి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని అన్నారు. ఈ మేరకు ఉత్తర్వ్యాలు + జారీ అయినట్లు పేర్కొన్నారు. కోనరావుపేటలో రిటర్నింగ్ అధికారిగా వికాస్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.




## సమర్థవంతంగా నామినేషన్లు స్వీకరించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:




సమర్థవంతంగా నామినేషన్లు స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాజు కుమార్ అన్నారు శనివారం కొనరావుపేట మండల కేంద్రం లో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఏన్నికల కేంద్రంలోకి నామినేషన్ వేసే అభ్యర్థి బలపరిచే వారు కాకుండా వేరే ఎవరిని నామినేషన్ సెంటర్లకు అనుమతించవద్దని ఎన్నికల నియమావళిని పాటించాలని అధికారులకు ఆదేశించారు ఆయన వెంట ఎంపీడీవో స్మిగ్ధా రెడ్డి ఆర్వోలు వివిధ అధికారులు వున్నారు.

## తిప్పాపూర్ రాజన్న గోశాలలో ఈవో తనిఖీ

**చలికాలంలో కోడెలకు ఇబ్బందులు**

**తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తిప్పాపురం గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి తనిఖీ చేశారు. గో శాలలో గోవులకు అందిస్తున్న పశుగ్రాసం, మెడిసిన్లు, వాటి ఆరోగ్య పరిస్థితి వంటి వివ రాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు ఈవో రమాదేవి ఆదేశాలు జారీ చేశారు.

## సినీ నటుడు బాలకృష్ణకు రాజన్న ప్రసాదాన్ని అందించిన హింగే కుమార్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



ప్రముఖ సినీ నటులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వేములవాడకు చెందిన హింగే కుమార్ వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందించారు. బాలకృష్ణ నటిస్తున్న అఖండ 2 సినిమా భారీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, రాజన్న ఆశీస్సులు బాలకృష్ణపై ఉండాలని కోరుకుంటున్నట్లు కుమార్ తెలిపారు

# ఆసుపత్రి పనులు డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం.

-గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా, గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులను డిసెంబర్ 31వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణం పూర్తయిన క్రిటికల్ కేర్ భవనానికి అవసరమైన వైద్య పరికరాలను త్వరగా తెప్పించి, వెంటనే సేవలను ప్రారంభించాలని సూచించారు. అలాగే, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాక్లను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రి పాత భవనం వెనుక వైపు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం, కలెక్టర్ రామగుండం మండలం మల్యాలపల్లిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల



హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఎం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## దీక్షా దివస్ సందర్భంగా రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

మంథని ప్రభాతవార్త:



దీక్షా దివస్ సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సారధ్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్ ఇనుముల

మంథని ప్రభాతవార్త;



రాష్ట్ర మంత్రిగా రెండు సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు డిసిసి అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి ఆయన మంత్రికి పుష్పగుచ్ఛం అందించే శుభాకాంక్షలు తెలిపారు. గత రెండు ఏండ్ల కింద అసెంబ్లీ ఎన్నికలు జరిగి, రాష్ట్రం లో అధికారంతో పాటు కీలకమైన రాష్ట్ర మంత్రి గా విశేష సేవలందిస్తూ , ఎన్నికలు జరిగి నేటికీ సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రజా సేవలో విజయ వంతంగా పూర్తి చేసిన మంత్రి డి. శ్రీధర్ బాబు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మంథని నియోజకవర్గం ప్రాంతానికి విశేష సేవలు అందించాలని ఆయన కోరారు.

## మైదంబండలో ఐదుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఐదుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో 1వ వార్డు బియ్యాన్ని పద్మ, 2వ వార్డు పందుల పద్మ, 3వ వార్డు ఎర్రం సౌందరయ్య, 4వ వార్డు కలవేన నవలోక, 5వ వార్డు జక్కుల చంద్రమోళి ఉన్నారు. నామినేషన్ స్వీకరణ గడువు ముగిసే సమయానికి ఆయా వార్డుల నుంచి ఒకే నామినేషన్ రావడంతో వారు ఏకగ్రీవం అయ్యారు.

## భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం అందించండి

### మంత్రి శ్రీధర్ బాబుకు మాజీ ఉపసర్పంచ్ ఇనుముల వినతి

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపల్ పరిధిలో దాదాపు రూ .162 కోట్లతో 9 కిలోమీటర్లకు పైగా నిర్మిస్తున్న నాలుగు లైన్ల శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం అందించే విధంగా చూడాలని మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. శనివారం హైదరాబాదు లోనీ మంత్రి నివాసంలో కలిసిన ఇనుముల శ్రీపాద బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడి మెరుగైన నష్ట పరిహారం అందించాలని రైతులకు సంబంధించిన వివరాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం పైన మంత్రి సానుకూలంగా స్పందించి పట్టణ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరుతూ భూనిర్వాసిత రైతులకు ఎలాంటి అన్యాయం జరుగకుండా చూస్తామని అన్నారు. అదేవిధంగా బైపాస్ రోడ్డు గురించి భూలు కోల్పోతున్న రైతులతో నేరుగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు భూములు కోల్పోతున్న రైతుల పక్షాన మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## చివరి రోజు నామినేషన్ కోసం బారులు తీరిన ఆశావహులు

మంథని ప్రభాతవార్త;



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి రోజు కావడంతో రాత్రి 10 గంటల వరకు కూడా సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయడానికి క్యూ లైన్ లో వేచి ఉన్నారు. నామినేషన్లు వేయటానికి చివరి రోజు కావటంతో మంథని మండలంలోని 10 క్లస్టర్ లో ఉదయం నుండి అధిక సంఖ్యలో ఆశావహులు బారులు తీరి ఉన్నారు. మొదటి రెండు రోజులు నామినేషన్లు వేసిన సర్పంచ్, వార్డు సభ్యులు తిరిగి రెండవ సెట్టు గా చివరి రోజు ఊరేగింపు తో వచ్చి నామినేషన్లు దాఖలు చేయడంతో క్లస్టర్ కార్యాలయంలో ఆశావహులు బారులు తీరి ఉన్నారు. మండలంలోని గద్దలపల్లి క్లస్టర్ కార్యాలయం వద్ద రాత్రి 8 గంటలకు సైతం 100 మంది వరకు ఆశావాహులు నామినేషన్లు దాఖలు చేయడానికి వేచి ఉండడం విశేషం. సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేయడానికి వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు సైతం తమ సొంత గ్రామానికి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

## రచ్చపల్లి సర్పంచ్‌గా రత్నదీప నామినేషన్

మంథని రూరల్ ప్రభాతవార్త;



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం మండలంలోని రచ్చపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మాజీ సర్పంచ్ జనగామ రత్న దీప శనివారం నామి నేషన్ దాఖలు చేశారు. శనివారం నామినేషన్ చివరి రోజు కావడంతో రత్నదీప నర్సింగరావు రచ్చపల్లి గ్రామం నుండి నామినేషన్ దాఖలు చేసే క్లస్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెచ్చపల్లి గ్రామాభివృద్ధికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని సింగరేణి నుండి రావలసిన బకాయిలను చెల్లింపు జరిగే విధంగా చూస్తామని ఆమె అన్నారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా దీవెన పథకం సద్వినియోగం చేసుకోవాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, ఎస్సీ కేటగిరీ కి చెందిన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 3500 రూపాయల పారితోషకం కొత్త పథకం కింద కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో 5 తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న బాలికలకు 1500 రూపాయలు బాలురకు 1000రూపాయలు కేటాయించడం జరిగిందని. సిజిజి.జీవోవి.ఇన్ వెబ్సైట్ లో 2025 డిసెంబర్ 20 లోగా అప్లై చేసుకోవాలని విద్యాశాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క తల్లిదండ్రుల తో పాటు వారి యొక్క అమ్మమ్మలు నాయనమ్మలు తాతయ్యలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పిల్లలు ఎక్కువగా సెల్ఫోన్తో గడుపుతున్నారని, పిల్లలు వారి యొక్క అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో ఎక్కువ కాలం గడపాలని, వారి వద్ద ఎన్నో విషయాలను నైతిక విలువలను నేర్చుకోవచ్చని అన్నారు. వారు ఒక తరానికి వారధులు అని అన్నారు. వారి వద్ద ఎంతో ఓర్పు సహనము వంటి విషయాలు నేర్చుకోవచ్చని అన్నారు. ఈరోజుల్లో వయోవృద్ధులను ఎక్కువగా వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారని, వారిని చూసి నేటి తరం పిల్లలు కూడా అనుసరిస్తున్నారని అన్నారు. హాజరైనటువంటి గ్రాండ్ పేరెంట్స్ కు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వారు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి పావని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

జగిత్యాల బ్యూరో- ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆద్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ 3 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే



తమకు తెలియజేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. జిరాక్స్ కాపీ లు వాడవద్దని, వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలి. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్ డి ఓ ను సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, డి ఈ వో రాము, మదన్ మోహన్, రేవంత్, డి వై ఎస్ వో రవి, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

### కొడిమ్యాల మండలంలో

### పంచాయతీ పోలింగ్ వైపు తొలి అడుగు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల-2025 ప్రక్రియకు అధికారిక శంఖారావం మోగింది. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున జరిగిన ఏర్పాట్ల కార్యక్రమంలో ఆర్వో, ఏఆర్ఓ లకు నామినేషన్ వ్యవహారాలకు అవసరమైన మెటీరియల్ అందించడం ద్వారా ఎన్నికల పనులు వేగం అందుకున్నాయి. ఈ చర్యతో మండలంలోని గ్రామాలలో అంతా రాజకీయ కదలికలతో కదిలిపోతోంది. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 30న ప్రారంభమై డిసెంబర్ 2 వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని ఏడు నామినేషన్ కేంద్రాల్లో చేపట్టనుండడం, అభ్యర్థుల పెరుగుతున్న ఆసక్తి, గ్రామాల్లో ఉత్కంఠ వాతావరణం స్పష్టమవుతున్నాయి. సర్పంచ్, వార్డ్ సభ్యుల పోస్టులపై ఎవరు బరిలోకి దిగుతారనే ఊహాగానాలు గ్రామ రాజకీయాల్లో చురుగ్గా వినిపిస్తున్నాయి. గత పంచాయతీ ఎన్నికల



కంటే ఈసారి పోటీ మరింత హోరాహోరీగా మారనుందనే సంకేతాలు ఇస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, గ్రామాభివృద్ధి అంశాలు, స్థానిక నేతల ప్రభావం అన్ని కలిసి ఓటు బ్యాంకుల లెక్కలను మార్చే పరిస్థితి కనిపిస్తోంది. అభ్యర్థులు ఇప్పటికే గ్రామాల్లో మోన యుద్ధం ప్రారంభించగా, నామినేషన్ మొదటి రోజుతోనే ఎన్నికల రంగం మరింత వేడెక్కేలా ఉంది. కొడిమ్యాలలో ఎవరు ఎదుగుతారు, ఎవరు పదవులు కాపాడుకుంటారు, కొత్త నాయకత్వం ఎక్కడ వెలుగులోకి వస్తుంది అన్నది ఇప్పుడు రాబోయే మూడు రోజుల నామినేషన్ దశ స్పష్టతనిస్తుందనడంలో సందేహం లేదు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు

## రాష్ట్ర స్థాయి గుర్తింపు

### -ఉత్తమ సేవలకు స్టూడెంట్స్ కౌన్సిలర్

### డా. పి. తిరుపతికి సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన సహా పాఠ్య కార్యక్రమాల్లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ కళాశాలల జాబితాలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ విజయోత్సాహాన్ని పురస్కరించుకుని కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డా. పి. తిరుపతిని శనివారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సహా పాఠ్య కార్యక్రమాల నిర్వహణలో డా. తిరుపతి చూపిన నిబద్ధత, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయాలనే తపన కళాశాలను రాష్ట్రస్థాయి గుర్తింపుకు దారి తీసిందని అభినందించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కూడా




అత్యుత్తమత సాధించవచ్చు అనే విషయాన్ని ఈ విజయం మరోసారి రుజువు చేస్తోందని తెలిపారు. సన్మాన గ్రహీత డా. తిరుపతి మాట్లాడుతూ కళాశాలలో పాఠ్య, సహా పాఠ్య రంగాల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ కళాశాలలు కూడా నాణ్యతలో ఏవిధంగా వెనుకబడవని నిరూపించేందుకు బృందం అంతా శ్రమిస్తున్నదని పేర్కొన్నారు. ఆయన ప్రిన్సిపాల్ కె. వేణు సహా అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్ కుమార్, భాస్కర్, శ్యామ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని

## కలిసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా జైపాల్



రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ధర్మపురి వార్త

## దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త



మార్గశిర మాసం శనివారం సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అనుబంధ ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు ఓపికతో క్యూ లైన్‌లో నిలబడి స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు.

## గొల్లపల్లిలో సహస్ర దీప మహా యజ్ఞం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గాయత్రి పరివార్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో గొల్లపల్లిలో మంగళ కలశ యాత్ర, సహస్ర దీప మహా యజ్ఞం కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వాసవి మాతా ఆలయం వద్ద నుండి శనివారం సాయంత్రం కలశాలు నెత్తిన పెట్టుకొని మహిళలు గాయత్రి మంత్రం పారాయణం చేస్తూ స్థానిక శ్యామ్ సుందర్ రెడ్డి కళ్యాణమండపం వరకు మంగళ కలశ యాత్ర నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి రాగా కలశ యాత్ర శోభయమానంగా సాగింది. సత్యనారాయణ వ్రతం నిర్వహించి వ్రత విశిష్ఠత గూర్చి శాంతి కుంజ్ ప్రతినిధి విక్రమ్ జీ వివరించారు .అనంతరం కళ్యాణ మండపంలో మహిళల చే సహస్ర దీప మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం (నేడు) 108 కుండముల గాయత్రి మహా యజ్ఞం నిర్వహించనున్నారు. యజ్ఞం అనంతరం భక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేసినట్టు గాయత్రి పరివార్, గాయత్రి ప్రజ్ఞామండలి జగిత్యాల వారు తెలిపారు. విశ్వశాంతి, లోక కళ్యాణర్థం నిర్వహించే ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంతికుంజ్ ప్రతినిదులు శివాజీరావు, విక్రమ్ జీ, పాటి దార్, గాయత్రి పరివార్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు

## మద్యం దొరకక మద్యం ప్రియుల అవస్థలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో ఉన్న రెండు మద్యం షాపులలో మద్యం లేకపోవడంతో మద్యం ప్రియులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టెండర్లలో మండల కేంద్రం లోని రెండు మద్యం షాపులు కొత్త వారికి వచ్చాయి. పాత షాపుల గడువు నేటి వరకు 30 వ తేదీ వరకు ముగియటంతో పాత మద్యం షాపుల యజమానులు నూతన స్టాకు తెప్పించలేదు దాంతో గత కొద్ది రోజులుగా ఉన్న స్థాకునే విక్రయించారు. మూడు, నాలుగు రోజులుగా మద్యం దొరకకపోవడంతో మద్యం ప్రియులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా నూతన మద్యం షాపులు డిసెంబర్ 1 వ తేదీ నుండి ప్రారంభించనున్నారు. అప్పటి వరకు మద్యం ప్రియులు అవస్థలు పడాల్సిందేనని అనుకుంటున్నారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

■ సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి

■ కలెక్టర్ పమేలా సత్పతి

■ ఘనంగా జిల్లా స్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 202526 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

✸ పంచాయితీ సమరం పైనాయకుల దృష్టి

✸ మూడు పార్టీలకు సవాల్ కానున్న పోరు

ప్రభాతవార్త కొనరావుపేట:




గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీల నాయకులు ప్రచారంపై దృష్టి సారించారు. మెజారిటీ గ్రామ పంచాయతీలను గెలిపించుకోవడం కోసం ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నారు. మొన్నటి వరకు మండలములో విరామం ప్రకటించినట్లుగా కనిపించిన పార్టీల నాయకులు ఇప్పుడు గ్రామాల్లో తిరుగతూ కార్యకర్తలను కలుస్తున్నారు. మొదట స్థానిక సంస్థల ఎన్నికలు ఈ పూర్తి అవుతాయనిఅనుకుంటే బీసీ రిజర్వేషన్ల ప్రతిష్టంభనతో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు మంగళవారం షెడ్యూలు జారీ చేసింది. మూడు విడతలుగా నిర్వహించనున్న ఈ ఎన్నికలు కోనరావుపేట మండలంలో తొలి విడతలో డిసెంబర్ 11న జరుగనున్నాయి.

## ✸ నాయకులకు సవాలే

ప్రధాన పార్టీల నాయకులకు ఈ ఎన్నికలు సవాల్ గా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాతవచ్చిన మొదటి ఎన్నికలు కావడంతో వారి పనితీరుకు పరీక్ష కానుంది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీ నువ్వా, నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. కాని ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రభుత్వ అది శ్రీనివాస్ మండల నాయకులకు అన్ని గ్రామాల సర్పంచ్లను గెలిపించుకు రావాలని ఆదేశించారు . పార్టీ కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే ముందు తమ పనితనం నిరూపించు కోవడంపై దృష్టి సారించినట్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఎన్నికల షెడ్యూలు వస్తుందనే ఆలోచనతో ముందుగానే గ్రామాల్లో తమ అభ్యర్థులను సూచిం చమని మండల నాయకులకు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయిన నేపథ్యంలో అప్పటి నుండి గ్రామాలలో తిరుగుతూ తమ పార్టీ నాయకులను సర్పంచులను గెలిపించుకొని రావాలని ఆదేశించారు బీజేపీకి ప్రజల్లో ఆదరణ ఉన్నా నాయకత్వం చాప కింది నీరులా అభ్యర్థులకు వెతుకుతున్నారు ఈ మధ్యనే నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు పార్టీ నాయకులకు సర్పంచి అభ్యర్థులను పార్టీ నాయకులు గెలిపించేలా చూడాలని ఆదేశించారు ఏది ఏమైనా మూడు పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పోటాపోటీగా ప్రచారం సాగించారు కొన్ని గ్రామాలలో ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు సర్పంచ్ బరిలో ఉండడంతో నాయకులకు తలనొప్పిగా మారింది రేపటినుండి అభ్యర్థుల ఉపసంహరణ ఉంటుంది నాయకులు మాత్రం మా పార్టీ సర్పంచులే గెలవాలని మిగతా సర్పంచ్ అభ్యర్థులకు ఉపసంహరించుకోవాలని డబ్బులతో ఎరవేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు

# బీసీలపై బిఆర్ఎస్ నాయకులది కపట ప్రేమ

▸ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్., హరీష్ రావులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని, అందుకు చట్టాన్ని తయారు చేసేందుకు అన్ని పార్టీల ఎమ్మెల్యేల మద్దతు కోసం కృషి చేశారని అన్నారు. బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించేందుకు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఒకవైపు కృషి చేస్తుంటే, ప్రతిపక్ష నాయకులు కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌజ్ కే పరిమితమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ అధిష్టానం పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ నాయకుడికి ఇచ్చారని, రాష్ట్ర కేబినెట్ లో బీసీలు, ఎస్సీలు ఉన్నారని అన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో ముఖ్యమంత్రి గా ఉన్న కేసీఆర్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు సమయం ఇచ్చేవారు కాదని, ఆ సమయంలో మంత్రిగా ఉన్న బీసీ నాయకుడు ఈటెల రాజేందర్ ను అకారణంగా పార్టీ నుండి వెళ్ళగొట్టారని, ఎస్సీ వర్గానికి చెందిన రాజయ్యకు అన్యాయం చేశారని ఆరోపించారు. అంబేద్కర్ జయంతి రోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు కెసిఆర్ కు సమయం ఉండదని విమర్శించారు. రానున్న సర్పంచ్ ఎన్నికలు పార్టీలకతీతంగా జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతు తెలిపే విధంగా ప్రజలు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, గరిగె రమేష్, బాలాగౌడ్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో పార్టీ నుండి నలుగురు అభ్యర్థుల పోటీ

## ఎంపిక ప్రక్రియ తలనొప్పిగా మారిందని తలలు పట్టుకుంటున్నారు

చిగురుమామిడి, ప్రభాతవార్త:



రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా చిగురు మామిడి మం డలంలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం బాగా వేడెక్కింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి, టిఆర్ఎస్, సీపీఐ నుండి నిలబడే, పోటీ చేయబోయే అభ్యర్థుల సంఖ్య పదుల స్థాయిలో చేరుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒక్కో పార్టీకి సంబంధించి ఒక్కో అభ్యర్థిని ఎంపిక చేయడం పార్టీ అధిష్టానానికి గుదిబండగా తయారైంది. కరవమంటే కప్పకు విడవమంటే పాముకు కోపం ఉన్న సంద్రంగా మారడంతో ఎంపిక ప్రక్రియ కొనసాగించలేక తలలు పట్టుకుంటున్నారు. గెలిచే అవకాశాలు కలిగి ఉన్నటువంటి అభ్యర్థులను కూడా ఎంపిక చేయడంలో సరైన అభ్యర్థులకు అన్యాయం జరిగే అవకాశాలు కూడా లేకపోలేదు. నాటినుండి ఒకే పార్టీలో కొనసాగుతున్న మాకు సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అవకాశం ఇవ్వకుండా ఇటీవల వలస వచ్చినటువంటి అభ్యర్థులకు ఇస్తే మాకు నష్టం జరుగుతుందనే అభ్యర్థుల ఆవేదనలు కూడా వినపడుతున్నాయి. కొన్ని పార్టీలు కేవలం గెలుస్తారనే అభ్యర్థుల వైపే మొగ్గ చూపుతున్నారని ఆయా పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దాదాపు 17 గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అలకలు ప్రారంభమయ్యాయని, పార్టీ మారుతామనే బెదిరింపులు కూడా వినిపిస్తున్నాయని సమాచారం. రెబల్ అభ్యర్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రెండు సంవత్సరాలు ఆలస్యం కావడం అభ్యర్థుల్లో పోటీ పెరగడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది. పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరగడంతో బుజ్జగింపులు ఎక్కువ అయ్యాయి. భవిష్యత్తు ఎన్నికల్లో మరొక అవకాశం ఇస్తామని ఆశావాహులను సముదాయించే ప్రయత్నంలో పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. నిజంగా కష్టపడి పనిచేసే పార్టీ అభివృద్ధి కోసం, గ్రామాల ఉన్నతి కోసం పనిచేసే సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసి వారి గెలుపు దిశగా పార్టీలు పనిచేయాలని విశ్వసిద్దాం.